త్వరలోనే పెండింగ్ బిల్లులు చెల్లిస్తాం

'ఆంధ్రజ్యోతి ఫోన్ ఇన్'లో గృహ నిర్మాణ సంస్థ పీడీ సత్యనారాయణ



ఏలూరుసిటీ, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):మాకు గృహాలు మంజూరు చేయాలి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇళ్లకు బిల్లులు ఇప్పించాలి. కనీసం మంచినీళ్లు కూడా లేని పలు కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి' అంటూ జిల్లావ్యాప్తంగా పలువురు జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.సత్యనారాయణ దృష్టికి తీసుకువచ్చారు. శుక్రవారం ఆంధ్రజ్యోతి నిర్వహించిన 'ఫోన్ ఇన్' కార్యక్రమంలో గృహ నిర్మాణ సమస్యలపై ప్రజలు పలు సమస్యలను వివరించారు. వీటిపై పీడీ వారి ఆధార్ నెంబరు ఆధారంగా ఆన్‌లైన్‌లో పరిశీలించి పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. త్వరలోనే పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. ఆయన దృష్టికి ప్రజలు తీసుకుని వచ్చిన ప్రధాన సమస్యలు..

ఆంధ్రజ్యోతి ఫోన్ ఇన్

ఇళ్లు.. స్థలాలు కావాలి

- మాకు ఇంటి స్థలం లేదు. ఇప్పించగలరు.
  - కేతినేని రమాదేవి, చింతలపూడి

పీడీ : ఇంటి స్థలం కోసం తహసీల్దార్ గారిని, లేదా సచివాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి.

- కొత్త ఇల్లును మంజూరు చేయగలరు.
  - ఎస్ పార్వతి, దెందులూరు
- కొత్త ఇంటికి దరఖాస్తు చేశాం. ఎప్పుడు మంజూరు అవుతుంది.
  - తమ్మిశెట్టి రాటాలు, వేగివాడ
- కొత్త ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నాం. ఇంతవరకు మంజూరు కాలేదు.
  - షేక్ నాగూర్‌బీ, దెందులూరు
- మేం ఇల్లు కట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. మంజూరు చేయగలరు.
  - ఎస్.త్రిమూర్తులు, కైకరం
- కొత్త ఇంటికి రుణం కోసం దరఖాస్తు చేశాం. మంజూరు చేయించండి.
  - కందుకూరి నాగమణి, దెందులూరు

పీడీ : మీ దరఖాస్తులు అందాయి. రిజిస్టర్ కూడా అయ్యాయి. త్వరలోనే మంజూరవుతాయి. ఆ తర్వాతే నిర్మాణం చేపట్టండి.

బిల్లులు పెండింగ్

- ఇల్లు నిర్మించుకున్నాం. బిల్లు రూ.19 వేలు మాత్రమే పడింది. మిగిలినవి రాలేదు.
  - పెరుగుమాళ్ళ సామ్రాజ్యం, అప్పన్నవీడు
- 2019లో కట్టుకున్న ఇంటికి బిల్లు రాలేదు. మా కట్టుకున్న వారికి వచ్చాయి.
  - మునీషా, చింతలపూడి
- 2019లో నిర్మించిన ఇంటికి బిల్లులు రెండుసార్లు వచ్చాయి. మిగిలిన రాలేదు
  - కోటా శేషు, చాట్రాయి
- 2017-18లో కట్టిన ఇంటికి రెండు విడతలుగా రూ.44 వేలు బిల్లు చెల్లించారు. మిగిలిన రావాలి.
  - సొంగా రవి, ధర్మాజిగూడెం
- గతంలో ఇల్లు నిర్మించినా బిల్లులు రాలేదు. కొత్త ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేశాం.
  - చిల్లా వెంకటేశ్వరరావు, లక్కవరం
- 2019లో నిర్మించుకున్న ఇంటికి బిల్లులు రాలేదు.
  - సీహెచ్ సుబ్బరావమ్మ, గురవాయిపాలెం
- 2014-19లో చింతలపూడి మండలంలో నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు రాలేదు. కొత్తగా కాలనీలు ఏర్పాటు చేయాలి.
  - బాబు, చింతలపూడి
- ఇల్లు నిర్మించుకున్నా ఒక బిల్లు మాత్రమే పడింది.
  - ప్రొద్దుటూరి వెంకన్న, చాట్రాయి
- 2016-17లో ఇల్లు నిర్మించుకున్నాం. బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.
  - గంధం శ్రీనివాసరావు, శెట్టివారిగూడెం

పీడీ : ఎన్టీఆర్ హౌసింగ్‌లో పెండింగ్ బిల్లులు చెల్లిస్తున్నాం. ఇప్పటికే ఇంటింటికీ సర్వే జరిగింది. బ్యాంకు ఖాతా పరిశీలన కోసం ఒక రూపాయి జమ చేశారు. త్వరలో పెండింగ్ బిల్లులు చెల్లింపు జరుగుతుంది. మీ సమస్య పరిష్కారం అవుతుంది.

- 2018-19లో నిర్మించుకున్న ఇంటి బిల్లులు రాలేదు.
  - నిమ్మల శ్రీదేవి, లక్కవరం

పీడీ : మీకు పూర్తిస్థాయిలో బిల్లులు వచ్చాయి. పెండింగ్ లేదు.

- ఇంటి ఫౌండేషన్ వేశాం. ఒక బిల్లు వచ్చింది. సిమెంట్, ఐరన్ ఇచ్చారు. ఆపై పురోగతి లేదు.
  - బి.వీరాస్వామి, చింతంపల్లి

పీడీ : హౌసింగ్ ఏఈని కలవండి.

- కొత్తగా ఇల్లు కట్టుకోవాలని దరఖాస్తు చేశాం. ఇంటి నిర్మాణం మొదలు పెట్టవచ్చా ?
  - సత్తిశెట్టి లక్ష్మి, లక్కవరం

పీడీ : ఇప్పటికే మీ దరఖాస్తు రిజిస్టరు అయింది. మంజూరైన తర్వాత ఇంటి నిర్మాణం చేపట్టండి.

సౌకర్యాలు కల్పించండి..

- నాగిరెడ్డిగూడెంలో వైఎస్ఆర్ కాలనీలు నిర్మించారు. కనీసం మంచినీటి సరఫరా జరగడం లేదు. కాలనీకి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.
  - అశోక్, చింతలపూడి

పీడీ : జల్‌జీవన్ మిషన్‌లో ఆ కాలనీలకు మంచినీటి పైప్‌లైన్లు వేశారు. మంచినీటి సమస్య పరిష్కారానికి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడతాం.

- గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన హౌసింగ్ కాలనీల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. వర్షం వస్తే కాలనీలు మునిగిపోతున్నాయి.
  - ఎం.రవి, ముదినేపల్లి

పీడీ : ఈ సమస్య మంత్రి గారి దృష్టికి వచ్చింది. త్వరలోనే పరిష్కారం అవుతుంది.

లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లాలో పీఎంఏవై అర్బన్, గ్రామీణ్, జన్‌మన్ తదితర పథకాల కింద 12,345 ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. ఇప్పటి వరకు 10,655 నిర్మాణాలు పూర్తి చేశాం. కొత్తగా ఇళ్లు కావాలని 31,151 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి విడతగా పీఎంఏవై అర్బన్ 2.0 కింద 1,604 ఇళ్లు మంజూరయ్యాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు గృహ నిర్మాణాలలో అదనపు ఆర్థిక సాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.70 వేలు అదనంగా ఇస్తుంది. ఇందుకు రూ.9 కోట్ల 68 లక్షలు కేటాయించింది. పీఎంఏవై అర్బన్, గ్రామీణ్ పథకాలకు ఇళ్ల నిర్మాణం యూనిట్ వ్యయం రూ.లక్షా 80 వేలు, జన్‌మన్ పథకం యూనిట్ వ్యయం రూ.2 లక్షల 39 వేలు. జిల్లాలో మంజూరైన 82,626 ఇళ్లకు 45,270 పూర్తయ్యాయి. 759 కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. 2026 మార్చి నాటికి మొత్తం ఇవి పూర్తి కావాలి.

సీహెచ్ పోతేపల్లిలో పామాయిల్ రిఫైనరీకి గ్రీన్‌సిగ్నల్

» జిల్లాలో ఆహార ప్రోసెస్ యూనిట్లకు కేబినెట్ ఆమోదం

ఏలూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలో ఫుడ్ ప్రోసెసింగ్ పరిశ్రమలు-ప్రత్యేక ప్రోత్సాహకాల్లో భాగంగా ఏలూరు జిల్లాలో ఆహార, పామాయిల్ ప్రోసెసింగ్ యూనిట్ల విస్తరణకు రాష్ట్ర కేబినెట్ శుక్రవారం ఆమోదముద్ర వేసింది. ద్వారకాతిరుమల మండలం సీహెచ్ పోతేపల్లిలో క్రూడ్ పామ్‌కెర్నల్ ఆయిల్ రిఫైనరీకి, స్పెషాలిటీ ఫ్యాట్స్ యూనిట్‌కు ప్రభుత్వం రాయితీలు కల్పించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. చింతలపూడి మండలం సీతానగరం కేంద్రంగా సాగుతున్న ఎంఎస్ గోద్రెజ్ ఆగ్రో వెట్ లిమిటెడ్ ఈ ప్రాంతంలో 20 ఎకరాల్లో రూ.208 కోట్ల పెట్టుబడితో 66 మంది ఉద్యోగులతో బ్రాంచ్ విస్తరణకు రంగం సిద్ధం కానుంది. 1990 దశకంలోనే ఈ సంస్థ ఇక్కడ పామాయిల్ గెలల ప్రోసెసింగ్ రిఫైనరీకి స్థలాలను రైతుల నుంచి కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో 20 ఎకరాల విస్తీర్ణంలో రిఫైనరీ విస్తరణ చేయడానికి దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. తాజాగా దీనికి అడుగులు పడనున్నాయి. దీంతో సమీపంలోని ద్వారకా తిరుమల, నల్లజర్ల, భీమడోలు, ఉంగుటూరు, గోపాలపురం తదితర మండలాల నుంచి ఈ ఫ్యాక్టరీకి ఆయిల్‌పామ్ గెలలను తరలించనున్నారు. అదే విధంగా జిల్లాలో ఆహార ప్రోసెసింగ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆమోదం లభించింది. దీనిపై జిల్లా యంత్రాంగం కసరత్తు చేయనుంది.

13 నుంచి జీఎస్టీ హేలాపురి ఉత్సవం

ఏలూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):జీఎస్టీ హేలాపురి ఉత్సవాన్ని ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు వారం రోజులపాటు జిల్లా స్థాయిలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ కె.వెట్రి సెల్వి అధికారులను ఆదేశించారు. గూగుల్ మీట్ ద్వారా శుక్రవారం ఆమె జిల్లా అధికారులతో సమీక్షిస్తూ ఏలూరు సర్ సీఆర్ రెడ్డి కళాశాలలో సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ ప్రతిబింబించేలా షాపింగ్ ఫెస్టిల్ ఏర్పాటు చేయాలన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలకు లబ్ధిని తెలిపేలా ఎలక్ట్రానిక్ గూడ్స్, వ్యవసాయ, ఉద్యానశాఖ, ఆక్వా, స్టేషనరీ, ఇంటికి కావాల్సిన వివిధ రకాల వస్తువులతో 25 నుంచి 30 వరకు స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, సబ్ కలెక్టర్ బొల్లి వినూత్న, ఆర్డీవోలు ఎం.అచ్యుత్ అంబరీష్, ఎం.ముక్కంటి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దొంగ సొత్తు జీవితాలు చిత్తు
■ లోపలి పేజీలో..



ఆశ్రం ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్ రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీస్తున్న ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజీవ్

ప్రైవేటు ఆసుపత్రుల బంద్ పాక్షికం

ఏలూరు అర్బన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎన్టీఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య చికిత్సలను నిలిపివేస్తూ ఏపీ ప్రైవేటు ఆసుపత్రుల సంఘం పిలుపు మేరకు శుక్రవారం నుంచి చేపట్టిన బంద్ ప్రభావం జిల్లాలో తొలిరోజు పాక్షికంగా కనిపించింది. జిల్లాలో ఎన్టీఆర్ వైద్యసేవ కింద ఉచిత వైద్య చికిత్సలను 32 ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రులు అందిస్తున్నాయి. వీటిలో శుక్రవారం ఏలూరులోని మూడు ఆసుపత్రుల్లో అవుట్ పేషెంట్ (ఓపీ) విభాగంలో వైద్యసేవలను నిలిపి వేయగా, మిగతా నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో యథాతథంగా ఓపీ, ఐపీ వైద్యసేవలందించారని ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజీవ్ తెలిపారు. ఈ మూడు ఆసుపత్రు లకు వచ్చిన ఓపీ కేసులను సమీప నెట్‌వర్క్ ఆసుపత్రులకు వైద్యమిత్ర, 108, 104 అంబులెన్సుల్లో తరలించామన్నారు. బంద్ విరమించే వరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కొనసాగుతాయన్నారు.

13న విధుల్లో చేరనున్న జేసీ అభిషేక్ గౌడ

ఏలూరు,అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమితులైన ఎంజే అభిషేక్ గౌడ ఈనెల 13వ తేదీ ఉదయం విధుల్లో చేరనున్నారు. ఈ మేరకు కలెక్టరేట్ వర్గాలకు సమాచారం అందింది. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ప్రజల ఫిర్యాదుల వేదిక (పీజీఆర్ఎస్)లో ఆయన పాల్గొనున్నారు.

కొనసాగుతున్న వర్షాలు

ఏలూరు సిటీ, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో జిల్లాలో వర్షాలు కొనసాగుతూనే ఉన్నాయి. గత 24 గంటల్లో జిల్లాలోనే అత్యధికంగా కుక్కునూరు మండలంలో 12.4 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. జిల్లాలో సరాసరి వర్షపాతం 1.5 మి.మీ నమోదైంది. మండవల్లి 10.6, పెదపాడు 5.6, ఆగిరిపల్లి 3.4, దెందులూరు 2.6, ముదినేపల్లి 2.2, నూజివీడు 1.6, వేలేరుపాడు 1.4, భీమడోలు, పెదవేగి 0.6 మి.మీ వర్షపాతాలు నమోదయ్యాయి.

పారా మెడికల్ కోర్సులకు మెరిట్‌లిస్టు

ఏలూరు క్రైం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషన్స్ కౌన్సిల్ వారిచే డిప్లొమో ఇన్ పారా మెడికల్ కోర్సులకు జారీ చేయబడిన నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకున్న వారి మెరిట్‌లిస్టులు కోర్సుల వారీగా ఏలూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ నోటీసు బోర్డులో ఉంచినట్టు ఏలూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సావిత్రి ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సెలింగ్ ఈనెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు ఏలూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో వెరిఫికేషన్ కోసం మెరిట్ లిస్టులో ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకుని రావాలని సూచించారు.

కృష్ణారావుపాలెం నుంచి ఎయిమ్స్‌కు బస్సు

చాట్రాయి, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):తెలంగాణ సరిహద్దు గ్రామం కృష్ణారావుపాలెం నుంచి మంగళగిరి ఎయిమ్స్ హాస్పటల్ వరకు ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీస్‌ను ఈ నెల 13 నుంచి నడపనున్నట్టు నూజివీడు ఆర్టీసీ డిపో మేనేజర్ రామాంజనేయులు తెలిపారు. టీడీపీ నాయకుడు నక్కా రాము వినతి మేరకు మంత్రి పార్థసారథి చొరవతో ఈ సర్వీసు పొడిగించినట్టు తెలిపారు. విజయవాడ-సత్తుపల్లి రోడ్డులో చనుబండ, కృష్ణారావుపాలెం, సూరంపాలెం తదితర గ్రామాలకు ఆంధ్ర బస్సులు లేకపోవడంతో మహిళలు ఉచిత ప్రయాణాన్ని పొందలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో విస్సన్నపేట నుంచి మంగళగిరి ఎయిమ్స్‌కు నడుపుతున్న బస్సును కృష్ణారావుపాలెం వరకు పొడిగించారు.

ప్రచారమేదీ?



(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

» రూ.1కే.. ఇంటి నిర్మాణ ప్లాన్
» 50 చ.మీలకు ప్లాన్ రుసుం తొలగింపు
» క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన లేమి
» పట్టించుకోని అధికార యంత్రాంగం
» ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు వెసులుబాటు

పట్టణాలు నగరాల్లో పేద, మధ్య తర గతి ప్రజలు సొంతింటి కల సాకారం చేసుకునేందుకు కూటమి ప్రభుత్వం బృహత్తర అవకాశం కల్పించింది. ప్లాన్‌లు కోసం కాళ్లరిగేలా తిరగడంతో పాటు వివిధ అనామత్ ఖర్చుల కింద వేలల్లో భరించే వెసులుబాటు నుంచి విముక్తి కల్పించింది. 50 చదరపు మీటర్ల సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు చెల్లించాల్సిన ప్లాన్ రుసుం ఎత్తేసింది. కేవలం రూ.1 చెల్లిస్తే అనుమతులు మంజూరు చేసేలా పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో ఏలూరు కార్పొరేషన్‌తో పాటు నూజివీడు, జంగా రెడ్డిగూడెం మునిసిపాలిటీలు, చింతలపూడి నగర పంచాయతీల్లో 1500 నుంచి 2వేల వరకు 50 చదరపు మీటర్ల విస్తీర్ణంలో పక్కా గృహాలు, రెండతస్తుల భవనాలు నిర్మిస్తుంటారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు అవకాశం..

ఇంటి నిర్మాణదారుడు ప్లాన్ కోసం ఆన్‌లైన్‌లో స్థలం పత్రాలు, ఆధార్‌కార్డు, లింక్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, ఈసీ, మార్కెట్ విలువ, సొంత అఫిడవిట్ ఇతర వివరాలను నమోదు చేయాలి. అనంతరం రూ.1 చెల్లిస్తే పురపాలక సంఘం ప్రణాళిక విభాగంలో అధికారులు వాటిని పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారు.

గత ప్రభుత్వంలో ఛార్జీల మోత

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఇళ్ల నిర్మాణ అనుమతి రుసుం, దరఖాస్తు ఛార్జీలు, ట్రీగార్డు, ఇంకుడుగుంత, ఆ ప్రాంత అభివృద్ధి ఛార్జీల పేరుతో రూ.15 వేలు నుంచి రూ.20 వేల వరకు వసూలు చేసేవారు. ఇంటికి 30 అడుగుల రహదారి ఉంటేనే ప్లాన్‌కు అనుమతి లభించేది. లేకుంటే తన స్థలంలోని 30 అడుగులను ఆయా పురపాలక సంఘానికి దాఖలు పరుస్తూ తన సొంత ఖర్చులతో రిజిస్ట్రేషన్ చేయిస్తే ప్లాన్ మంజూరు చేసేవారు. కూటమి సర్కార్ ఆ నిబంధనలను సవరించింది.

నిస్తేజం వీడేదెన్నడో ?

అయితే ఈ పథకం అమలు ప్రారంభించి కొద్దినెలలు అవుతోంది. అధికారులు, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది కనీసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో పథకం అమలు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటి వరకు జిల్లాలో ఏలూరు కార్పొరేషన్ సహా ఏ పురపాలక సంఘంలోను అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులకు సమన్వయం కొరవడిందనే విమర్శలున్నాయి. చింతలపూడి నగర పంచాయతీలో ఈ పథకం అమలు తీరుపై కమిషనర్ అంబటి రాంబాబును వివరణ కోరగా ఇప్పటికేమి దరఖాస్తులు రాలేదన్నారు. ఏలూరు కార్పొరేషన్‌లో కనీసం ఫోన్ ఎత్తి సమాచారం చెప్పే అధికారులే కరువయ్యారు. టౌన్ ప్లానింగ్ కిందిస్థాయి నుంచి పైస్థాయి అసిస్టెంట్ సిటీ ప్లానర్ సునీత వరకు అంతా ఇన్‌చార్జుల ఏలుబడిలోనే సాగుతోంది. కనీసం ఒక్క దరఖాస్తు కూడా రాలేదని సమాచారం. కనీసం ఈ పథకం అమలుపై కలెక్టర్ స్థాయిలోను ఎటువంటి సమీక్షలు జరగలేదు. ఇప్పటికైనా పాలక వర్గాలు, అధికారులు ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తే వారికి మేలు జరుగుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ - ఆఫీస్‌తో పారదర్శకత

త్వరితగతిన పనులు పూర్తి
ఇంటి నుంచే సేవలు పొందే అవకాశం

ఏలూరు టూటౌన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు త్వరితగతిన పూర్తి చేయడం కోసం ఈ-ఆఫీస్ విధానాన్ని కూటమి ప్రభుత్వం మరల అమలులోకి తెచ్చింది. ఈ- ఫైల్ విధానం వల్ల పనుల్లో పారదర్శకత ఉంటుంది. ఉద్యోగుల్లో జవాబుదారీతనం ఉంటుంది. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2014 డిసెంబరు 20వ తేదీన ఈ-ఆఫీస్ విధానానికి శ్రీకారం చుట్టారు. ఏలూరు నగరపాలక సంస్థలో ఈ-ఆఫీస్ విధానాన్ని 2014-19 వరకు నిరాటకంగా అమలు చేశారు.

పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం

అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ విధానానికి ప్రాధాన్యం ఇవ్వకుండా మొక్కుబడిగా పరిపాలన సాగించింది. పనుల్లో పారదర్శకత లోపించి ప్రజలు ఇబ్బందులకు లోనయ్యారు. ప్రభుత్వ ఆఫీసుల్లో జవాబు దారీతనం తగ్గింది. దీన్ని దృష్టిలో పెట్టుకుని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ- ఆఫీస్ విధానానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. సీఎం చంద్రబాబు అక్టోబరులో ఈ-ఆఫీస్ విధానంలో నగరాలు, మునిసిపాలిటీల్లో పటిష్ఠంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఏలూరు నగర పాలక సంస్థలో ఈ-ఆఫీస్ విధానం వేగం పుంజుకుంది. దాదాపు 80 శాతం ఫైళ్లన్నీ ఈ-ఆఫీస్ ద్వారానే పూర్తవుతున్నాయి. ఇంజనీరింగ్ సెక్షన్‌లో నిధులు లేక పనులు ఆలస్యంగా పూర్తి చేయడంతో ఈ-ఆఫీస్ విధానం కొంచెం వెనుక బడింది. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సెక్షన్, పారిశుధ్యం, అకౌంట్స్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో (మిగతా 8వ పేజీలో)



అక్రమంగా బాణసంచా నిల్వ ఉంచితే చర్యలు : ఎస్పీ

ఏలూరు క్రైం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):దీపావళి పండుగ నేపథ్యంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఓ ప్రకటనలో సూచించారు. జిల్లాలో ఎవరైనా అక్రమంగా బాణసంచా, టపాసులను ఇళ్ల వద్ద కాని మరేఇతర ప్రదేశాల్లో కాని నిల్వలు ఉంచినా, విక్రయించినా అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా అక్రమ బాణసంచా తయారీ చేసినా, అమ్మకాలు జరిపినా అలాంటి వారి సమాచారాన్ని డయల్ 112కు తెలపాలన్నారు.

నూరు శాతం లక్ష్యాన్ని అధిగమించాం : డీటీసీ

ఏలూరు క్రైం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): వాహన తనిఖీల విభాగంలో నూరుశాతం లక్ష్యాన్ని రవాణాశాఖ అధిగమించిందని జిల్లా ఉప రవాణా కమిషనర్ షేక్ కరీమ్ తెలిపారు. రవాణా శాఖ వాహన తనిఖీల మీద నెలకు రూ.85 లక్షల చొప్పున ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు ఆరు నెలలకు రూ.ఐదు కోట్ల 10 లక్షలను జిల్లాకు లక్ష్యంగా నిర్ణయించగా రూ.ఐదు కోట్ల 80 లక్షలను వసూలు చేసినట్టు తెలిపారు. 8,821 కేసులు నమోదు చేయడం ద్వారా 114 శాతం లక్ష్యాన్ని సాధించగలిగామన్నారు. ఇందులో ఫిట్‌నెస్ లేని వాహనాలపై 1,018 కేసులు నమోదు చేసి రూ.24 లక్షల 83 వేలు, పర్మిట్ లేని వాహనాలపై 374 కేసులు నమోదు చేసి రూ.36 లక్షల 36 వేల 300, పన్ను చెల్లించని వాహనాలపై 2,273 కేసులు నమోదు చేసి రూ.18 లక్షల 76 (మిగతా 8వ పేజీలో)

అందని గౌరవ వేతనం!

» 22 నెలలుగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు ఎదురుచూపులు



ఏలూరు రూరల్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నుంచి రావాల్సిన గౌరవ వేతనాల కోసం సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఎదురు చూస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఐదు నెలలు, కూటమి పాలనలో 17 నెలలు మొత్తం 22 నెలల గౌరవ వేతనాలు బకాయిలున్నాయి. నెలకు ఎంపీపీకి రూ.6వేలు, ఎంపీటీసీకి రూ.3వేలు, జడ్పీటీసీలకు నెలకు రూ.6వేలు చొప్పున గౌరవ వేతనం ఇస్తారు. జిల్లాలో 547 పంచాయతీల సర్పంచ్‌లు, 876 మంది ఎంపీటీసీలు, 48 మంది జడ్పీటీసీలు ఉన్నారు. వీరి పదవీ కాలం 2026 ఏప్రిల్‌తో ముగియనుంది. కానీ ప్రభుత్వం మూడు నెలల ముందుగానే ఎన్నికలకు వెళ్లే యోచన చేస్తోందని వారు చెబుతున్నారు.

భ్రష్టు పట్టించిన వైసీపీ ప్రభుత్వం

2015లో అప్పటి టీడీపీ ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవ వేతనాలను భారీగా పెంచింది. అప్పటి వరకు మైనర్ పంచాయతీ సర్పంచ్‌కు రూ.ఆరు వందలు, మేజర్ పంచాయతీ సర్పంచ్‌కు రూ.వెయ్యి, ఎంపీటీసీలకు రూ.750, ఎంపీపీ, జడ్పీటీసీలకు రూ.1500 గౌరవ వేతనం వచ్చేది. ఈ క్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు నెలకు రూ.3 వేలకు, జడ్పీటీసీలు, ఎంపీపీలకు రూ.6 వేలకు గౌరవ వేతనం పెంచింది. టీడీపీ హయాంలో గౌరవ వేతనాలు మూడు నెలలకు ఒకసారి నిధులు విడుదల అయ్యేవి. కాని గత వైసీపీ అధికారంలోకి వచ్చాకా ఆ విధానానికి స్వస్తి పలి కింది. పైపైచ్చు స్థానిక సంస్థలను భ్రష్టు పట్టించిం ది. కేంద్రం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ఖజానాకు మళ్లించుకుని పంచాయతీలను కుదేలు చేసింది. ప్రజలు ఎన్నుకున్న స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను డమ్మీగా మార్చింది. ఆయా సభ్యులకు కనీసం గౌరవ వేతనం చెల్లించలేదు. ఎంపీటీసీగా గెలిచి నాలుగేళ్లు నిండాయి. ఇందులో మూడింట ఒక వంతు కాలానికి మాత్రమే గౌరవ వేతనం అందింది. నిధులు, గౌరవం ఎటూ లేవు. కనీసం గౌరవ వేతనాలు కూడా నెలలు తరబడి ఇవ్వక పోవడం దారుణమని సభ్యులు వాపోతున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థలకు ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో తమ గౌరవ వేతనాల బకాయిల నిధులు విడుదల చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సైబర్ సెల్ సీఐ దాస్

వృద్ధులే సైబర్ నేరగాళ్ల లక్ష్యం

» జిల్లా సైబర్ సెల్ సీఐ దాస్

ఏలూరు క్రైం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్లు వృద్ధులను లక్ష్యంగా చేసుకుని అరెస్టుల పేరుతో సొమ్ములను అకౌంట్ల నుంచి ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటున్నారని ఇలాంటి వారి బారినపడవద్దని ఏలూరు జిల్లా సైబర్ సెల్ సీఐ దాస్ సూచించారు. ఏలూరు సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన సదస్సును శుక్రవారం రాత్రి నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు వాట్సప్, వీడియో కాల్స్ చేసి డిజిటల్ అరెస్టు చేస్తున్నామంటూ బెదిరించి అకౌంట్లకు సొమ్ములను ట్రాన్స్‌ఫర్ చేయించుకుని మోసగిస్తారన్నారు. ఇలాంటి వారి కాల్స్‌కు స్పందించవద్దని డిజిటల్ అరెస్టు లేదని వివరించారు. బ్యాంక్ అకౌంట్లు, ఓటీపీలను, డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలను ఎవరికి చెప్పవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేయవద్దని, ఓపెన్ చేయడం వల్ల ఫోన్ హ్యాక్ అవుతుందన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ సెల్ మహిళా ఎస్ఐ వల్లీ పద్మ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.


ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ధ్వజారోహణ

నమో వేంకటేశా..

వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ధ్వజారోహణతో అంకురార్పణ.. శేష వాహనంపై శ్రీవారు



కోనసీమ తిరుమల వాడపల్లి కాంతులీనింది. వేదమంత్రోచ్చరణ, మంగళ వాయిద్యాలు, భక్తుల గోవిందనామ స్మరణతో మార్మోగింది. చందన స్వరూపుడైన వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవానికి అంకురార్పణ జరిగింది. ఆలయ ముఖ, వసంత మండపాల్లో ఫల, పుష్ప అలంకరణలు సుగంధ పరిమళాలు వెదజల్లాయి.

ఆత్రేయపురం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు శుక్రవారం ఉదయం వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం స్వస్తి వచనం, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రుత్విక్‌వరుణ, దీక్షాధారణ, అకల్మష హోమం, అగ్ని ప్రతిష్ఠాపనలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు. సాయంత్రం విశ్వక్సేన పూజ, వాస్తు పూజ, హోమాలు చేశారు. వసంత మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు, రాత్రి ధ్వజారోహణం ఎగురవేశారు. ధ్వజ పీఠాన్ని మేళతాళాలలో ఊరేగించి దేవతలను ఆహ్వానించారు. శ్రీవారు పరావాసుదేవ అలంకరణలో శేష వాహనంపై తిరువీధుల్లో విహరించారు.

9 రోజులు జరిగే బ్రహ్మోత్సవాలకు భద్రతా ఏర్పాట్లను ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ రాహుల్ మీనా పరిశీలించారు.


నిత్య కల్యాణ మండప ఆవరణలో శ్రీవారు, అమ్మవార్ల కల్యాణ తంతు

నేత్రపర్వం.. శ్రీవారి కల్యాణం

ద్వారకాతిరుమల, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): చిన వెంకన్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో నిలిచిన నిత్యార్జిత సేవలు శుక్రవారం పునః ప్రారంభమయ్యాయి. ఈ నెల 2నుంచి 9వరకూ బ్రహ్మోత్సవాలు జరిగాయి. ఈ రోజుల్లో స్వామివారి ఆలయంలో ఆర్జిత సేవలు నిలిచిపోయాయి. గురువారం రాత్రి బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం కావడంతో నిత్యార్జిత కల్యాణాలు, ఇతర ఆర్జిత సేవలు శుక్రవారం ప్రారంభమైనట్లు ఆలయ ఈవో ఎన్వీ సత్యనారాయణమూర్తి తెలిపారు. నిత్యార్జిత కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్ల కల్యాణ తంతు ఆలయ అర్చకులు వైభవంగా జరిపారు.

13న వ్యాసాశ్రమ శతాబ్ది ఉత్సవం

ఏలూరు రూరల్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):వ్యాసాశ్రమం స్థాపించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఏలూరులో శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళారత్న కేవీ.సత్యనారాయణ తెలిపారు. అసంగానంద గిరి స్వామీజీ శుక్రవారం కేవీ సత్యనారాయణ నివాసానికి వచ్చారు. వ్యాసాశ్రమ శతాబ్ది ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. 13న ఏలూరు కన్యకా పరమేశ్వరి సత్రంలో ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఉదయం హోమాలు, స్వామి వారి దివ్య సందేశం ఏర్పాటు చేసినట్లు కేవీ.సత్యనారాయణ తెలిపారు.


ఏలూరు బస్టాండ్ ఆవరణలో నిలిచిన వర్షపు నీరు




నాన్‌స్టాప్ బస్ టిక్కెట్ కౌంటర్ వద్ద, బస్టాండ్ నుంచి బయటకు వచ్చే మార్గంలో నీరు

ఈ బస్టాండ్‌లో అడుగు పెట్టలేం!

ఏలూరు ఆర్టీసీ కొత్త బస్టాండ్ నిర్వహణలో జిల్లా స్థాయి స్వచ్ఛత అవార్డు సొంతం చేసుకుంది. బస్టాండ్ నిర్వహణ, సౌకర్యాలు ప్రయాణికులకు అనువుగా ఉన్నాయి. కానీ బస్టాండ్ ఆవరణను పట్టించుకునే వారే లేరు. బస్టాండ్‌లో అడుగు పెట్టడానికి ప్రయాణికులు ఎన్ని అవస్థలు పడుతున్నారో ఎవరికీ పట్టదు. చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోతుంది. రోజుల తరబడి నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. బస్టాండ్‌కు వచ్చేవారు.. బస్సు దిగి బయటకు వెళ్లే వారు సర్కస్ ఫీట్ చేయాల్సిందే. బస్సులు ఆ నీరు చిమ్ముకుంటూ వెళుతున్నాయి. బస్టాండ్ పరిసరాలపై అధికారులు శ్రద్ధ వహించాలి. - ఫొటోగ్రాఫర్/ఏలూరు



నక్కల డ్రెయిన్ ముంచేసింది

ఆచంట, పోడూరు, యలమంచిలి మండలాల్లో 400 ఎకరాల్లో కుళ్లిన వరి


ఎ.వేమవరంలో ముంపుబారిన పడి కుళ్లిపోయిన నాట్లు


నీట మునిగిన చేలు (ఫైల్)

నక్కల డ్రెయిన్ శివారు ఆయకట్టు ఏటా ముంపు బారిన పడడంతో రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారు. సార్వా సీజన్‌లో భారీ వర్షాలు.. గోదావరి వరదకు నక్కల డ్రెయిన్ పొంగి వరి చేలను ముంచేస్తోంది. డ్రెయిన్ పూడిక, తూడుతో వందల ఎకరాలకు ముంపు తప్పడం లేదు. గత వైసీపీ ప్రభుత్వం డ్రెయిన్లను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో ఈ ఏడాది సమస్య మరింత తీవ్రమైంది. ప్రస్తుత సార్వా సీజన్‌లో నాట్లు మునిగిపోవడంతో రెండుసార్లు నాట్లు వేశారు. మళ్లీ మునగడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

- వర్షం, వరదలతో మునుగుతున్న చేలు
- వరి రైతులకు ఏటా తప్పని నష్టం
- ప్రస్తుత సార్వా సీజన్‌లో రెండుసార్లు ముంపు
- కుళ్లిపోయిన వరి నాట్లు

యలమంచిలి, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):నక్కల డ్రెయిన్ రైతులకు పెను శాపంగా మారింది. తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం కాకరపర్రు వద్ద మొదలైన నక్కల డ్రెయిన్ సుమారు 40కిలోమీటర్లు ప్రవహించి యలమంచిలి మండలం వడ్డిలంక వద్ద గోదావరిలో కలుస్తోంది. మురుగు కాలువ దిగువన సుమారు 35 వేల ఎకరాల్లో వరి సాగవుతుంది.

ఏటా ఖరీఫ్ సీజన్ ఆగస్టు, సెప్టెంబరులో అధిక వర్షాలు, గోదావరి వరదలకు నక్కల డ్రెయిన్ నిలిచిపోయి వరి చేలను ముంచెత్తుతోంది. డ్రెయిన్‌లో పూడిక, గుర్రపుడెక్క, తూడు పేరుకుపోవడంతో వరద సమయంలో డ్రెయిన్ ఎగదన్ని చేలు నీట మునుగుతున్నాయి. చేలల్లో మురుగు బయటకు పారక నాట్లు కుళ్లిపోతున్నాయి. డ్రెయిన్‌ను ఆనుకుని ఉన్న ఆచంట వేమవరం, గుమ్ములూరు, వద్దిపర్రు, కాంబొట్లపాలెం, చింతదిబ్బ గ్రామాల పరిధిలో వందలాది ఎకరాల్లో చేలు ముంపుబారిన పడుతున్నాయి.

రెండు సార్లు నాట్లు వేసినా..

ఈ ఏడాది సార్వా సీజన్‌లో ఆచంట వేమవరం, గుమ్ములూరు, వద్దిపర్రు, కాంబొట్లపాలెం, చింతదిబ్బ గ్రామాల పరిధిలో నక్కల డ్రెయిన్‌ను ఆనుకుని ఉన్న సుమారు 400 ఎకరాల్లో వరి పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రాంతాల్లో రైతులు ఆగస్టులో నాట్లు వేశారు. కొద్ది రోజులకే భారీ వర్షాలు, వరదతో చేలు మునిగి నాట్లు కుళ్లి పూర్తిగా దెబ్బతిన్నాయి. తర్వాత రైతులు సెప్టెంబరులో రెండోసారి నాట్లు వేశారు. మళ్లీ వర్షాలు, వరదతో వరి చేలు వారం రోజులకు పైగా ముంపులో ఉన్నాయి. నాట్లు కుళ్లిపోవడంతో రైతులు చూస్తూ ఉండిపోయారు. అప్పులు తెచ్చి పెట్టిన పెట్టుబడి నీటిపాలవడంతో కన్నీరే మిగిలింది.

గట్లు పటిష్ఠత గాలికొదిలేశారు..

నక్కల డ్రెయిన్ ముంపు సమస్య పరిష్కారానికి 2019లో టీడీపీ ప్రభుత్వం రూ.17 కోట్ల అంచనాతో గబియన్‌వాల్ (గట్టు పటిష్ఠత) నిర్మాణం, ఆధునీకరణ పనులు ప్రారంభించారు. సుమారు 2.5 కిలోమీటర్ల మేర గబియన్‌వాల్ నిర్మించేందుకు ప్రతిపాదనలు జరిగాయి. ముంపు సమస్య తీరనుందని అప్పట్లో రైతులు ఆశ పడ్డారు. సుమారు 10శాతం పనులు పూర్తయిన దశలో ప్రభుత్వం మారింది. వైసీపీ ప్రభుత్వం గబియన్ వాల్ నిర్మాణం, డ్రెయిన్ ఆధునీకరణ పనులను గాలికొదిలేసింది. ఐదేళ్ల పాటు సమస్య మరింత తీవ్రం కావడంతో రైతులు నిండా మునిగిపోతున్నారు. ప్రస్తుత పంట నష్టంపై రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులు ఎదురు చూస్తున్నారు.

నష్టాన్ని అంచనా వేస్తున్నాం



వరదలు, భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి పంట దెబ్బతింది. పంట నష్టంపై ఎన్యూమరేషన్ జరుగుతోంది. ఈ నెల 16వ తేదీలోగా పంట నష్టం వివరాలను నమోదు అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తాం.
పీవీవీఎస్ఎస్‌పీ ప్రసాద్, ఏడీఏ


నక్కల డ్రెయిన్‌లో పేరుకుపోయిన తూడు, గుర్రపు డెక్క

ప్రభుత్వం ఆదుకోవాలి



ఐదు ఎకరాల్లో వరిసాగు చేస్తున్నాను. రెండు సార్లు నాట్లు వేశాం. రెండు సార్లూ ముంపుతో నాట్లు కుళ్లిపోయాయి. సుమారు రూ.50వేలు పైగా పెట్టుబడి పెట్టాను. రూపాయి కూడా రాని దుస్థితి . నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.
దొంగ రాంబాబు, కౌలు రైతు, ఆచంట వేమవరం

డ్రెయిన్ ఆధునీకరించాలి



మూడున్నర ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాను. రెండుసార్లు వేసిన నాట్లు కుళ్లిపోవడంతో ఏం చేయాలో తోచని పరిస్థితి. ఏటా సార్వా సీజన్‌లో ముంపుతో నష్టపోతున్నాం. ప్రభుత్వం డ్రెయిన్ ఆధునీకరణ పూర్తిచేసి, రైతులను ఆదుకోవాలి.
అనిశెట్టి నారాయణమూర్తి, రైతు, కాంబొట్లపాలెం

ముంపుతో అప్పులపాలయ్యాం



ఐదు ఎకరాల్లో నాట్లు వేశాను. ముంపుబారిన పడి కుళ్లిపోయాయి. మళ్లీ రెండోసారి నాట్లు వేశాను. మరోసారి మునిగి నాట్లు కుళ్లిపోవడంతో తీవ్రంగా నష్టపోయాం. అప్పుతెచ్చి పెట్టిన పెట్టుబడి నీళ్లపాలయింది. ఏటా సార్వాలో నష్టాలబారిన పడి అప్పులపాలవుతున్నాం.
- కె.వెంకన్న, కౌలురైతు, ఆచంట వేమవరం

లక్ష్య సాధనలో దూసుకుపోతున్న బాలికలు


రమ్యకు గ్రామస్తుల స్వాగతం

తణుకు/దెందులూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): బాలికలు అవకాశాలను అందిపుచ్చుకుని లక్ష్యం దిశగా ముందుకు సాగుతున్నారు. పురుషులకు ఏమాత్రం తక్కువ కాదని సవాల్ విసురుతున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంబంధిత రంగాల ప్రోత్సాహంతో అద్భుత విజయాలు సాధిస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్‌కు బాట వేసేలా వెన్నంటి ఉంటున్నారు. నేడు ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా పలు రంగాలలో విజయం సాధిస్తున్న బాలికల మనోగతం..

నేడు అంతర్జాతీయ బాలికా దినోత్సవం

దెందులూరు మండలం పోతునూరు పంచాయతీ పరిధిలోని ఉండ్రాజవరం గ్రామానికి చెందని కంటుబోతు రమ్య బీఎస్ఎఫ్ జవాన్‌గా ఎంపికైంది. రమ్య విజయంతో గ్రామం మొత్తం సంతోషంతో ఉక్కిరి బిక్కిరి అయింది. శిక్షణ పూర్తి చేసుకుని శుక్రవారం ఇంటికి వచ్చిన రమ్యకు గ్రామస్తులంతా పూలు చల్లి స్వాగతం పలికారు. కంటుబోతు నాగు, పద్మ దంపతుల కుమార్తె రమ్య డిగ్రీ చదివింది. దేశ రక్షణపై మక్కువతో నిరంతర సాధన చేస్తూ 2022లో బీఎస్ఎఫ్‌కు దరఖాస్తు చేసింది. అన్ని పరీక్షల్లో రమ్య విజయం 2023లో బీఎస్ఎఫ్‌కు ఏడాది పాటు శిక్షణ పూర్తి చేసుకుంది. స్వగ్రామానికి వచ్చిన రమ్యకు హారతులు పట్టిన గ్రామస్తులు మురిసిపోయారు. ఆమె తమ గ్రామానికి గర్వకారణమని గ్రామస్తులంటే, తన లక్ష్య సాధనలో కఠోర శ్రమతో ముందుకు సాగినట్లు రమ్య చెప్పింది. బాలికా దినోత్సవాన ఆమె రాక తమకు పండగ అని గ్రామస్తులంతా అభినందనలు తెలిపారు.

అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి : మైత్రి దాసు



జాతీయ, జిల్లా స్థాయి హాకీలో అనేక మెడల్స్ సాధించాను. ఇన్‌లైన్ హాకీ 36వ స్టేట్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించాను. 61వ నేషనల్ చండీఘర్‌లో జరిగిన నేషనల్ పోటీలలో రన్నర్‌గా నిలిచాను. 37వ రాష్ట్రస్థాయి పోటీలలో బ్రాంజ్ మెడల్, 62వ నేషనల్స్ కొయంబత్తూర్‌లో జరిగిన పోటీలలో గోల్డ్ మెడల్ సాధించా. ఇంటర్నేషనల్ ప్లేయర్‌గా ఎదగడమే లక్ష్యం.

ఆర్చరీలో జాతీయ స్థాయికి.. కె.రేనా సమీక్షా రెడ్డి



ఆర్చరీ పోటీలలో జాతీయ స్థాయిలో ఆడాలని ఉంది. పది, పదిహేను మీటర్ల దూరం పోటీలలో అత్యధిక స్కోరు చేసి సిల్వర్ మెడల్ సాధించాను. మిక్స్ ఆంధ్రప్రదేశ్ పోటీలలో గోల్డ్‌మెడల్ సాధించాను. 12వ ఎన్‌టీపీసీ చెరుకూరి లెనిన్, వోల్గా మెమోరియల్ మినీ అండర్-14, 4, 9 నేషనల్ ఆర్చరీ చాంపియన్‌షిప్ పోటీలలో పతకాలు సాధించాను.

ఏషియా గేమ్స్‌లో ఆడటమే లక్ష్యం : పి.అమూల్య



భవిష్యత్‌లో ఏషియా గేమ్స్‌లో ఆడటమే నా ముందున్న లక్ష్యం. 2023లో స్కేటింగ్‌లో రోలర్ హాకీతో ప్రారంభించాను. అదే సంవత్సరం రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించాను. మిక్సిడ్‌లో బ్రాంజ్ మెడల్, చండీఘర్‌లో 61వ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నాను. 2024లో స్టేట్‌లో రెండు బ్రాంజ్‌లు, అదే సంవత్సరం 62వ నేషనల్ పోటీలకు ఎంపికయ్యాను. చెన్నైలోని కొయాంబత్తూర్‌లో పోటీలలో పాల్గొన్నాను.

పైలట్ కావడమే లక్ష్యం : కె.లహరి



భవిష్యత్‌లో పైలట్ అవ్వాలని లక్ష్యం. పాఠశాల స్థాయి నుంచి ఎన్‌సీసీలో చేరాను. క్రమశిక్షణతో పాటు అన్ని విధాలుగా తమ స్కూలు మాంటిస్సోరీ స్కూలు నేర్పుతున్నారు. ఇందులో భాగంగా స్కూలులో ఎన్‌సీసీలో చేరి శిక్షణ పొందుతున్నాను. నాకు చాలా బాగా ఉపయోగపడుతుంది.

విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలి

ఏపీ నిట్‌లో టెక్రియా 2025 ప్రారంభం



తాడేపల్లిగూడెం అర్బన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలని, వినూత్న పరిశోధనలతో నూతన శిఖరాలను అధిరోహించాలని ఏపీ నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ ఎన్వీ.రమణారావు అన్నారు. తాడేపల్లిగూడెం ఏపీ నిట్‌లో టెక్రియా 2025 కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. రమణారావు మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించి నూతన ఆవిష్కరణలను చేపట్టాలన్నారు. ఆలోచనలకు పదును పెడితే ఎన్నో అద్భుతాలను సాధించవచ్చన్నారు. కొలువుల సాధనకు నైపుణ్యాలే కీలకమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం అన్నారు. అసోసియేట్ డీన్ డాక్టర్ రాజేశ్వరరెడ్డి కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. అనంతరం ఇన్‌చార్జి డైరెక్టర్ రమణారావును శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. కార్యక్రమంలో డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ కే.హిమబిందు కార్యదర్శి వేదంత రెడ్డి, డీన్‌లు వి.సందీప్, ఎస్.జయరాం, కార్తీక్ శేషాద్రి, వీరేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు

నిట్ విద్యాసంస్థల్లోని క్లబ్‌లు, అసోసియేషన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సాంకేతిక ప్రదర్శనలు, గేమ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈఈఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎక్స్‌పో, నేచర్ క్లబ్ ఆధ్వర్యంలో నేచర్ హంట్, స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో గన్ షూటింగ్, రింగ్స్, మెకానికల్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెక్నికల్ క్విజ్, 3డీ ప్రింగ్ లేజర్, ఎన్గ్రేవింగ్, ఫొటోగ్రఫి ఆధ్వర్యంలో విజన్ టెక్ తదితర కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలను తిలకించేందుకు పలు విద్యాసంస్థల నుంచి విద్యార్థులు భారీగా హాజరయ్యారు.

ఆకట్టుకున్న డ్రోన్ చాలెంజ్

మెకానికల్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రోన్ చాలెంజ్ గేమ్ అందరినీ ఆకట్టుకుంది. ఈ గేమ్‌లో ఐదు దిశలుంటాయి. ఇవి ఎత్తుగాను, పల్లంగాను, గుండ్రంగా దగ్గరి దగ్గరగా ఉంటాయి. గేమ్‌లో పాల్గొన్న వ్యక్తి రిమోట్ సాయంతో డ్రోన్ నడుపుతూ కింద పడిపోకుండా నిర్ణీత సమయంలో ఐదు దశలను దాటుకుని ముందుకు వెళ్లాలి. ఎవరైతే తక్కువ సమయంలో నిర్దేశిత లక్ష్యంతో చేరిన వారిని విజేతలుగా ప్రకటించారు.


డ్రోన్ చాలెంజ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న ఇంజనీరింగ్ విద్యార్థులు

స్మార్ సిటీ ప్రత్యేక ఆకర్షణ

సివిల్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తక్కువ ప్రదేశంలో భవన సముదాయాలతో నిర్మించిన స్మార్ట్ సిటీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ ఆదా, సోలార్ పవర్ సిస్టం, వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడం అంశాలతో నిర్మించిన భవన నిర్మాణ నమూనాలు ఆకట్టుకున్నాయి. భవనం లోపలికి అడుగు పెట్టగానే లైట్లు వెలిగే విధంగా.. తిరిగి బయటకు వెళ్లగానే లైట్లు ఆరిపోయే విధంగా సాంకేతికత విద్యార్థుల ప్రతిభను చాటింది.



సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల స్మార్ట్ సిటీ ప్రదర్శన

అక్కసుతోనే వైసీపీ దుష్ప్రచారం : బొలిశెట్టి



ఏలూరు రూరల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో ఇస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతో వైసీపీ దానిపై దుష్ప్రచారం చేస్తోందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం ఏలూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి రూ.1,000 కోట్లు, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో నేషనల్ హైవే కనెక్టివిటీకి రూ.4.90 కోట్లు, ఎర్ర కాలువ అభివృద్ధికి మరో మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయడంపై సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. జగన్ మాటలు నమ్మి మరోసారి మోసపోయేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. వైసీపీ హయంలో కల్తీ మద్యం ఏరులైపారి జంగా రెడ్డిగూడెంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. టీడీపీ నాయకుడు ఘంటా ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లో కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించినట్టు తెలిపారు.

13న ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటీస్ మేళా

ఏలూరు అర్బన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):కేంద్ర సాంకేతికాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13 ఉదయం 10 గంటలకు ఏలూరు ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటీస్ షిప్ మేళా నిర్వహిస్తున్నామని, ఇందులో ప్రముఖ కంపెనీలు హాజరవుతాయని ప్రిన్సిపాల్ డి.భూషణం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్ పాస్/ఫెయిల్, ఐటీఐ, డిప్లొమా లేదా ఏదైనా వృత్తి విద్యాకోర్సు పూర్తిచేసిన విద్యార్థులు మేళాలో పాల్గొనవచ్చునన్నారు. వివరాలకు ఫోన్ నంబరు 08812-230269లో సంప్రదించాలని కోరారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న యశస్వి

తూర్పుకాపులకు ఓబీసీ సర్టిఫికెట్ల సాధనకు కృషి

ఏలూరు రూరల్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):ఓబీసీ సర్టిఫికెట్ల సాధనకు తూర్పు కాపులంతా ఐక్యంగా ముందుకు రావాలని రాష్ట్ర తూర్పు కాపు అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి పిలుపునిచ్చారు. శుక్రవారం ఏలూరు జడ్పీ సమావేశ మందిరంలో కార్పొరేషన్ ద్వారా అమలయ్యే పథకాలపై అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ ఓబీసీ సర్టిఫికెట్ల మంజూరుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు పిడకల రామారావు, ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, అప్పారావు, కరణం పెద్దిరాజు, రాష్ట్ర నాయకులు చనుమో చంద్రశేఖర్, బలగం సీతారాం, మరగాని అప్పారావు, బంకా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముళ్లపూడి రేణుక, చిత్రంలో బీజేపీ నాయకులు

ఆత్మ నిర్భర్ భారత్‌పై విస్తృత ప్రచారం : రేణుక

ఏలూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా ప్రజలు, యువత, మహిళలకు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత ప్రచారాన్ని కల్పించేలా సెప్టెంబరు 25 నుంచి డిసెంబరు 10వ తేదీ వరకు 90 రోజుల అవగాహన కార్యక్రమాల నిర్వహణకు కార్యాచరణ అమలు చేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి ముళ్లపూడి రేణుక తెలిపారు. ఏలూరులో శుక్రవారం ఆమె విలేకరులు, ఆత్మనిర్భర్ భారత్ జిల్లా కమిటీ సమావేశాల్లో మాట్లాడారు. ప్రధాని స్వదేశీ వస్తువుల తయారీ పరిశ్రమలకు మరింత ప్రోత్సాహకాలు కల్పిస్తున్నారన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్ కిశోర్, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, రాంబాబు, కన్వీనర్ కల్యాణ చక్రవర్తి, కట్నేని కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'అపెస్సా' ఏలూరు జిల్లా నూతన కార్యవర్గం



అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందిస్తున్న సభ్యులు

ఏలూరు రూరల్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్స్ స్టాటిస్టికల్ సబార్డినేట్ సర్వీసెస్ (అపెస్సా) ఏలూరు జిల్లా యూనిట్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. శుక్రవారం జిల్లా అర్థగణాంక అధికారి కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికలో అధ్యక్షుడిగా కొయ్యూరు గాంధీ, ఉపాధ్యక్షులుగా కె వసుధ, జనరల్ సెక్రటరీగా ఇందిరా ప్రియదర్శిని, సంయుక్త కార్యదర్శిగా బి. ప్రభాకరరావు, ట్రెజరర్‌గా ఎం. ప్రభావతి ఎంపికయ్యారు. నూతన అధ్యక్షుడు గాంధీ మాట్లాడుతూ మండలంలో సహాయ గణాంక అధికారులకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సీపీఓ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

ఆరోగ్య పరిరక్షణకు గుడ్డు దోహదం



గుడ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ ఆనందరావు

తాడేపల్లిగూడెం రూరల్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): వెంకట్రామన్నగూడెం బఫెల్లో రీసెర్చ్ సెంటర్ వద్ద శుక్రవారం గుడ్డు దినోత్సవం నిర్వహించారు. పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ కె.ఆనందరావు మాట్లాడుతూ ప్రతి ఏటా మనిషి 180 గుడ్లు తినడం వల్ల మంచి ఆరోగ్యం సమకూరుతుందన్నారు. ప్రకృతి ప్రసాదించిన అనేక పోషక విలువలుగల గుడ్డు అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. సీనియర్ శాస్త్రవేత్త కె.నాగరాజు కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు దెందులూరు విద్యార్థి



రత్నభూషణం

దెందులూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు దెందులూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థి కర్నాటక రత్నభూషణం ఎంపికయ్యాడని హెచ్ఎం విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఏలూరు ఇండోర్ స్టేడియంలో జరిగిన రెజ్లింగ్ పోటీల్లో 35 కేజీల విభాగంలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచి ఎంపికవడంపై పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

దొంగ సొత్తు జీవితాలు చిత్తు



ఏలూరు జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లు (ఫైల్)

- భీమవరానికి చెందిన ఓ నగల వ్యాపారి తనకు తెలిసిన ఖాతాదారుడి వద్ద 40 గ్రాముల పాత బంగారు వస్తువులను కొనుగోలు చేసి నాలుగు లక్షలు సొమ్ములు ఇచ్చేశాడు. వీటిని విక్రయించిన వ్యక్తిని తీసుకుని నెల రోజుల తర్వాత పోలీసులు వ్యాపారి వద్దకు వచ్చి.. మీరు 'కొన్నది దొంగ సొత్తు' అని చెప్పి రికవరీ చేశారు. దీంతో వ్యాపారికి నాలుగు లక్షలు నష్టం.
- ఉండికి చెందిన ఒకరు తనకు తెలిసిన వ్యక్తి వద్ద రూ. 50 వేలకు బైక్ కొనుగోలు చేశాడు. దీనికి సంబంధించిన పత్రాలను తర్వాత ఇస్తానని చెప్పడంతో నమ్మాడు. కొద్ది రోజుల తర్వాత పోలీసులు అతనికి ఫోన్ చేసి 'మీరు కొన్నది దొంగ బైక్' అని చెప్పడంతో ఇతన షాక్ తిన్నాడు. ఆ బైక్‌ను స్టేషన్‌లో అప్పగించి ఊపిరి పీల్చుకున్నాడు.
- భీమవరానికి చెందిన ఓ వ్యాపారి ఊరు వెళ్లేందుకు రైల్వే స్టేషన్‌కు వచ్చాడు. అతని లక్షన్నర విలువైన సెల్‌ఫోన్‌ను గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించాడు. ఈ దొంగ ఈ ఫోన్‌ను వేరే వ్యక్తికి సగం ధరకే విక్రయించాడు. కొనుగోలు చేసిన వ్యక్తి ఫోన్‌లో సిమ్ వేయగానే జిల్లా స్పెషల్ టీమ్ ఆ వ్యక్తికి ఫోన్ చేసి 'ఈ ఫోన్ మీకెక్కడిది..? ఇది దొంగతనానికి గురైన ఫోన్.. తక్షణం పోలీసు కార్యాలయంలో అప్పగించాలని చెప్పడంతో కొనుగోలు చేసిన వ్యక్తి ఖంగుతిన్నాడు.
- ఆకివీడుకు చెందిన ఒక మహిళ తన ఇంటి సమీపంలో వున్న మరో మహిళకు తన భర్త తక్కువ ధరకు బంగారం కొన్నాడని చెప్పింది. కావాలంటే మీకు ఇస్తానని చెప్పడంతో ఆశపడిన ఆమె నాలుగు లక్షలు చెల్లించి కొనుగోలు చేసింది. కొన్ని రోజులకు పోలీసులు వచ్చి.. అది దొంగ బంగారం మీరు ఎలా కొన్నారంటూ ప్రశ్నించి స్వాధీనం చేసుకున్నారు. ఇలా ఒకటి, రెండు కాదు.. పెద్ద సంఖ్యలో దొంగ వస్తువులను కొని ప్రజలు నష్టపోతున్నారు.

(భీమవరం క్రైం-ఆంధ్రజ్యోతి)



పెరిగిన దొంగతనాలు

- తక్కువ ధరకే దొంగ సొత్తు.. బైక్‌లు, బంగారం, సెల్‌ఫోన్ల విక్రయాలు
- కొని చిక్కుల్లో పడుతున్న ప్రజలు..
- సెకండ్ హ్యాండ్ వస్తువులపై జాగ్రత్త వహించాలని పోలీసుల హెచ్చరిక



బంగారం, వెండి ధరలు ఇటీవల భారీగా పెరగ డంతో అదే స్థాయిలో దొంగతనాలు పెరిగాయి. తాళం వేసిన ఇళ్లు, రోడ్లపై వెళుతున్న మహిళలు, వృద్ధులను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్నారు. దొంగిలించిన వస్తువులు దుకాణాల్లో కొనుగోలు చేయకపోవడంతో అమాయకులకు ఎర వేస్తున్నారు. తక్కువ ధరకు బంగారం, వెండి విక్రయిస్తామని, తాము ఆస్తులు కొన్నామని, అర్జెంటుగా నగదు అవసరమని, మాయ మాటలు చెప్పి విక్రయిస్తున్నారు. కొంత కాలానికి దొంగ పోలీసులకు పట్టుబడి దొంగిలించిన వస్తువులు ఎక్కడ విక్రయించాడో చెబుతున్నాడు. దీంతో ఇతని వద్ద వస్తువులు కొనుగోలు చేసిన వారు పోలీసులకు పట్టుపడుతున్నారు. అటు దొంగకు ఇచ్చిన సొమ్ములు పోయి, కొనుగోలు చేసిన వస్తువులు పోలీసులకు అప్పగించి తీవ్రంగా నష్టపోతున్నారు. చోరీ సొత్తుకు ఆశపడి కొందరు బంగారు దుకాణదారులు కొనుగోలు చేసి చిక్కుల్లో పడుతున్నారు.

నమ్మి మోసపోవద్దు



తక్కువ ధరకు బంగారం, వెండి, వాహనాలు, సెల్‌ఫోన్లు వస్తున్నాయని సెకండ్ హ్యాండ్ వస్తువులు కొని ఎవరూ మోసపోవద్దు. తక్కువ ధరకు వస్తున్నాయంటేనే అవి దొంగ సొత్తు కాని, ఊరికే వచ్చినవి కాని అయ్యి వుంటాయని అర్థం చేసుకోవాలి. ఇటీవల దొంగతనాలు పెరిగాయి కాబట్టి సెకండ్ హ్యాండ్ వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. అవతలి వారిపై అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

- ఆర్‌జీ జయసూర్య, డీఎస్పీ, భీమవరం

వాటిని కొనుగోలు చేయద్దు

తక్కువ ధరకు వస్తుందని, నాణ్యతగా ఉందని ఆశ పడి తెలియని, తెలిసిన వ్యక్తుల నుంచి ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్లు, బంగారం, వెండి, ఫర్నీచర్, గృహోపకరణాలు వంటి సెకండ్ హ్యాండ్ వస్తువులు కొనుగోలు చేయవద్దని పోలీసులు హెచ్చరిస్తు న్నారు. సెల్‌ఫోన్ల దొంగతనాలపై పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల ఎస్పీలు అద్నాన్ నయీం అస్మి, కేపీఎస్ కిశోర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. స్పెషల్ టీమ్‌లను ఏర్పాటుచేసి పోయిన, దొంగిలించబడిన సెల్‌ఫోన్లపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ విధంగా ఈ రెండు జిల్లాల్లో వేలాది ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. అలాగే బంగారు వస్తువులు, బైక్‌లను కూడా స్వాధీనం చేసుకుని వాటిని కూడా అప్పగించారు.

డీఏ బకాయిలపై క్యాబినెట్‌లో ఏదీ చర్చ

ఏలూరు రూరల్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):ఉద్యోగులకు పెండింగ్ డీఏలు, పీఆర్సీ బకాయిలపై క్యాబినెట్ సమావేశంలో చర్చించకపోవడం శోచనీయమని, దీపావళి కానుకగా డీఏ ప్రకటిస్తారని ఆశించిన ఉద్యోగులకు నిరాశే ఎదురైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం, రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యలు కనీసం చర్చించకపోవడంపై ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 16 నెలలు అయినా ఇప్పటికే అనేకసార్లు క్యాబినెట్ సమావేశాలు జరిగినా ఉద్యోగులకు రావలిసిన బకాయిలు, పెండింగ్ డీఏలు, పీఆర్సీపై నిర్ణయం తీసుకోకపోవడంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ఉద్యోగుల సమస్యలపై కొన్ని సంఘాలు ఇప్పటికే ఆందోళన బాట పడుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులను దూరం చేసుకోకుండా సమస్యలపై చర్చించి న్యాయం చేయాలని రవీంద్రరాజు విజ్ఞప్తి చేశారు.

రామాలయం విగ్రహాల దొంగలు అరెస్ట్

చింతలపూడి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): రేచర్ల పంచాయతీలోని రామాలయంలో అపహరించిన విగ్రహాల కేసును పోలీసులు ఛేదించారు. అపహరించిన లభ్యమయ్యాయని, ముగ్గురు దొంగలను అరెస్ట్ చేశామని చింతలపూడి ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు. రామాలయంలో విగ్రహాలు తొలగించి ఆ స్థానంలో గుంత తవ్వి మట్టి పోశారంటూ రేచర్లలో గ్రామస్థులు గురువారం ఆందోళన చేపట్టారు. రేచర్ల తండా రామాలయంలో విగ్రహాలు తన సొంత స్థలం రామాలయంలో ఉన్నాయని, గుడిలో ఉన్న విగ్రహాలు తొలగించి వాటిని అక్కడి నుంచి మాయం చేసిన అదే గ్రామానికి చెందిన దారావత్ బాలు, దారావత్ మంగమ్మ, కృష్ణమూర్తి అపహరించారని దారావత్ దీప్తి ఫిర్యాదు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆ విగ్రహాలు నాగిరెడ్డిగూడెం ప్రాజెక్టు సమీపంలో స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

క్రైం సమాచారం

ఆటో డ్రైవర్ ఆత్మహత్య

ఏలూరు క్రైం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):ఏ కారణమో తెలియదు కాని ఆటో డ్రైవర్ తన ఇంట్లోని బాత్‌రూమ్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏలూరు శనివారపుపేటకు చెందిన యర్రా వెంకటేశ్వరరావు(48)కు భార్య సూర్యప్రభావతి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె భీమవరంలో బీటెక్, కుమారుడు పాలిటెక్నిక్ చదువుతున్నారు. పిల్లల చదువుల నిమిత్తం దంపతులిద్దరూ భీమవరంలో ఉంటున్నారు. ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు ఆర్థిక సాయం పొందేందుకు ఈ నెల 5న ఏలూరు వచ్చారు. 8న అతడి భార్య, పిల్లలు వెళ్లిపోయారు. అప్పటి నుంచి అతడి ఇంట్లో ఒంటరిగానే ఉంటున్నాడు. కారణం తెలియదు.. శుక్రవారం ఉదయం బాత్‌రూమ్‌లో ఉరి వేసుకుని ఉండడాన్ని పక్కింటి వారు బంధువులకు సమాచారం ఇచ్చారు. త్రీటౌన్ సీఐ వి.కోటేశ్వరరావు ఇంటికి చేరుకుని పరిశీలించి, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

ఏలూరు క్రైం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):మద్యం మత్తులో ఓ వ్యక్తి పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. దెందులూరు మండలం రామారావుగూడెంకు చెందిన చట్టుమాల డేవిడ్‌రాజు (50)కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. అతిగా మద్యం తాగే అలవాటు ఉంది. ఈనెల 9వ తేదీ రాత్రి అతిగా మద్యం తాగి పురుగుల మందు కూడా తాగేశాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. ఈ ఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ఏలూరు క్రైం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):అస్సాం రాష్ట్రంలోని గౌహతికి చెందిన ఒక ప్రయాణికుడు త్రిపుర వెళ్తూ మార్గమధ్యలో దెందులూరు మండలం అలుగులగూడెం సమీపంలో రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. ఏలూరు రైల్వే పోలీసులకు సమాచారం అందడంతో రైల్వే ఎస్ఐ శివన్నారాయణ ఆధ్వర్యంలో హెచ్‌సీ పి.శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి వద్ద ఆధారాల బట్టి బంధువులకు సమాచారం ఇచ్చారు.

బంగారం చోరీపై కేసు నమోదు

టి.నరసాపురం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): బంగారం చోరీపై కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.జయబాబు తెలిపారు. తెడ్లం పంచాయతీలోని శ్రీరామవరం గ్రామానికి చెందిన పంతగాని నాగరాజు తాపీపని చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 7న ఉదయం తన కుమారుడిని పాలకొల్లులోని హాస్టల్‌కు తీసుకెళ్లి అదేరోజు సాయంత్రం గ్రామానికి వచ్చి ఇంటికి వెళ్లకుండా అదే గ్రామంలో ఉంటున్న తల్లి ఇంటికి వెళ్లి మరుసటి రోజు పనికి వెళ్లిపోయాడు. సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా ఇంటితాళాలు పగలకొట్టి బీరువాలో ఉన్న ముప్పావుకాసు జోడు, పావుకాసు ఉంగరం, కొంత నగదు, అపహరించి నట్లు గుర్తించారు. ఈ మేరకు బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ఐపీ పెట్టిన చేపల వ్యాపారి

ఆకివీడు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):చేపల కొనుగోలు, అమ్మకాలు జరిపే వ్యాపారి రూ.30 లక్షలకు ఐపీ పెట్టాడు. స్థానిక లాంచీలరేవులోని చేపల మార్కెట్‌లో సుమారు ఎనిమిదేళ్ల నుంచి సమతానగర్‌కు చెందిన అనిల్ వర్తకుల దగ్గర చేపలు కొనుగోలు చేసి బెంగళూర్, కేరళ, కర్ణాటక లోడింగ్ చేస్తుంటాడు. పది మంది వర్తకులకు రూ.29.60 లక్షలు బకాయి పడ్డాడు. మూడు నెలల నుంచి కనబడుట లేదు. ఈ క్రమంలో అనిల్ అమ్మను వర్తకులు నిలదీయగా తనకు సంబంధం లేదని ఆమె తెలిపింది. శుక్రవారం పది మంది వర్తకులకు ఏలూరు జిల్లా కోర్టు నుంచి అతడు ఐపీ పెట్టినట్టు నోటీసులు వచ్చాయి. నవంబరు 5న కోర్టుకు హాజరుకావాలని పేర్కొన్నారు. దీంతో చేపల వర్తకులు లబోదిబోమంటున్నారు.



తణుకులో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ విశ్వనాథ్

ఒంటరి మహిళను బెదిరించి.. బంగారం దోచుకున్న పది మంది అరెస్టు

- రూ.16 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్న పోలీసులు

తణుకు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):తణుకు వారణాసి వారి వీధిలో నివాసం ఉంటున్న ఒంటరి మహిళను చంపుతామని బెదిరించి బంగారు ఆభరణాలు అపహరించిన కేసులో పది మందిని శుక్రవారం పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. తణుకు పట్టణ పోలీసు స్టేషన్‌లో తాడేపల్లిగూడెం డీఎస్పీ విశ్వనాథ్ వివరాలను వెల్లడించారు. గత నెల 26వ తేదీన ఒంటరిగా నివాసం ఉంటున్న వాకలపూడి కనకదుర్గను అర్ధరాత్రి సమయంలో ముఖానికి మాస్కులు ధరించి ఇంటిలోకి ప్రవేశించి ఆమె చేతులను వెనక్కికట్టి, అరిస్తే చంపుతామని బెదిరించి ఒంటి మీద ఉన్న బంగారు ఆభరణాలు, బీరువాలో వున్న ఆభరణాలు సుమారు 70 కాసులతోపాటు రూ.70 వేల నగదును తస్కరించారు. అప్పట్లో పట్టణంలో తీవ్ర సంచలంగా మారిన కేసును సీఐ కొండయ్య ఆధ్వర్యంలో దర్యాప్తు చేశారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నేరానికి పాల్పడిన పది మంది, మరి కొంతమందితో కలిసి ప్రణాళిక ప్రకారం దోపిడీకి పాల్పడి బంగారం, నగదు దొంగిలించి అందరూ పంచుకున్నట్టు చెప్పారు.

ఈ కేసులో మహారాష్ట్రకు చెందిన సందీప్ రామశంకర్ ఉపాధ్యాయ, మహమ్మద్ ఇక్బాల్ షేక్, రాజమహేంద్రవరానికి చెందిన మీసాల శ్రీనివాసరావు, నిమ్మకాయల శ్రీకాంత్, దుర్గాపు సత్యనారాయణ, దివ్వల యేసు, బిక్కవోలు మండలం బలభద్రపురానికి చెందిన గొర్రెపూడి వెంకటరమణ, శ్రీకాకుళం చిన్న, కర్రి సాయి, చంద్రారెడ్డిలను శుక్రవారం అరెస్టు చేశారు. వారి నుంచి పది బంగారు గాజులు, చెవి దిద్దులు జత, మాటీలు జత కలిసి 162.25 గ్రాముల బంగారు వస్తువులైన రూ.16లక్షలు విలువైన ఆభరణాలు, వినియోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. సీఐలు కె.కొండయ్య, బి.కృష్ణకుమార్, బి.బి.రవికు మార్, ఎస్ఐలు కె.శ్రీనివాసు, కె.ప్రసాదు, డి.ఆదినారాయణ, కె.చంద్రశేఖర్. పి.ప్రేమ్‌రాజ్ సిబ్బంది ఎస్.శ్రీధర్, పి.సంగీతరావు, పి.సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

తమిళనాడుకు జార్ఖండ్ బాలల అక్రమ రవాణా

ఆరుగురు దళారులపై కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు

ఏలూరు క్రైం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన బాలలను అక్రమంగా తమిళనాడులోని బనియన్ల ఫ్యాక్టరీలో కార్మికులుగా చేర్పించడానికి తీసుకువెళ్తున్న ఆరుగురు దళారులను గుర్తించి వారిపై ఏలూరు రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. వారి నుంచి 14 మంది బాలలను సంరక్షించారు. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన పేదరికంలో ఉన్న బాలలు 12 నుంచి 14 ఏళ్లలోపు వారు మొత్తం 14 మందిని తమిళనాడులోని ఒక బనియన్ల ఫ్యాక్టరీలో పనుల్లో పెట్టడానికి తీసుకువెళ్తున్నారు.

జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన రూప్‌లాల్ మిరడా, కార్తన్ గంగరాయ్, ముఖేష్‌కోరా, మహవీర్ ముర్మూ, మనోరూప్ హజ్రా, డిస్కోదాస్‌లు ఆప్రాంతానికి చెందిన పేదరికంలో ఉన్న 14 మంది బాలలను తమిళనాడుకు రైలులో తీసుకువెళ్తున్నారు. ఏలూరు పెద్ద రైల్వేస్టేషన్‌లో అర్ధరాత్రి రైల్వే పోలీసులు తనిఖీలు చేపట్టారు. బాలలు ఉండడంతో అనుమానం కల్గి వారిని ప్రశ్నించారు. ఈమేరకు బాలలను సంరక్షించి దళారులైన ఆరుగురిపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. బాలలను జిల్లా బాలల సంరక్షణ అధికారులకు అప్పగించడంతో వారిని ఏలూరులోని శనివారపుపేటలో ఉన్న బాలల సంరక్షణ హోమ్‌నకు తరలించారు.

16, 17న హార్టీకల్చర్ మాన్యువల్ కౌన్సెలింగ్

తాడేపల్లిగూడెం రూరల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి):డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయ పరిధిలోని అనుబంధ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 16, 17 తేదీల్లో మూడో విడత మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్టు రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు తెలిపారు. ఈ నెల 16న 1,346 ర్యాంకు నుంచి 21,942 ర్యాంకు వరకు, 17న 21,943 నుంచి 60,497 ర్యాంకు మధ్య వారికి మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు వివరించారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో స్వయంగా హాజరుకావాలని సూచించారు. ఏ కళాశాలలో సీట్లు పొందారో ఆ కళాశాలలో వెంటనే చేరాల్సి ఉంటుందన్నారు.



రోడ్డుపై గోతుల్లో నాటిన మొక్క

రోడ్డుపై గోతుల్లో మొక్కలు నాటి నిరసన

టి.నరసాపురం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని అప్పలరాజుగూడెం ప్రధాన సెంటర్‌లో రోడ్డు అధ్వానంగా మారింది. వాహనదారులు గోతుల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గోతుల్లో కొబ్బరి, అరటిమొక్కలు నాటి నిరసన తెలిపారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడెల్లి వెంకట్రావు మాట్లాడుతూ మండలంలో ప్రధాన రహదారులన్నీ నరక కూపాలుగా మారాయన్నారు. అప్పలరాజుగూడెం ప్రధాన కూడలిలో ఉన్న గోతులు ప్రమాదకరంగా ఉన్నాయని వాహనదారులు, స్థానికులు ప్రమాదాల్లో గాయపడుతున్నారన్నారు. ప్రభుత్వం కనీసం పూడ్చి ప్రమాదాలు నివారించాలని కోరారు. ఉన్నతాధికారులు స్పందించాలని రోడ్డు అభివృద్ధి చేసి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా 27, 28, 29 తేదీల్లో టి.నరసాపురంలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొడ్డపాటి రాజు, మండల నాయకులు రాజీవ్, గాంధీ, బొడ్డుల గంగాభవాని, చెల్లమ్మ, రామలక్ష్మి, మడకం కుమారి, తదితరులు పాల్గొన్నారు.



తంగెళ్లమూడి క్యాంపులో మాట్లాడుతున్న రత్నప్రసాద్

విభిన్న ప్రతిభావంతులకు మెరుగైన వైద్యసేవలందించాలి : రత్నప్రసాద్

ఏలూరు క్రైం/పెదవేగి, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):విభిన్న ప్రతిభావంతులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ తెలిపారు. శుక్రవారం ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా ఏలూరు-తంగెళ్లమూడిలో ఉన్న మిషన్ ఆఫ్ చారిటీ విభిన్న ప్రతిభావంతుల గృహంలో, పెదవేగి మండలం వంగూరులోని జేఅండ్‌జే కరుణోదయ విభిన్నప్రతిభావంతుల ప్రత్యేక పాఠశాలలో వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తంగెళ్లమూడిలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తికి న్యాయసేవలు అందుబాటులో ఉంచాలన్న ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తంగెళ్లమూడిలో డీఎంహెచ్‌వో పీజే అమృతం, సీడబ్ల్యూసీ ఇన్‌చార్జి చైర్మన్ పి.వెంకటేశ్వరరావు, ప్యానల్ న్యాయవాది బి.సంగీతరావు, వంగూరులో జేఅండ్‌జే కరుణోదయ, పాఠశాల మేనేజర్ డామ్నిక్ తదితరులు పాల్గొన్నారు.

సరిపల్లి పద్మశ్రీ కాలనీలో ఉద్రిక్తత

నరసాపురం రూరల్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి):సరిపల్లి పంచాయతీ పరిధిలోని పద్మశ్రీకాలనీలో శుక్రవారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఓ ప్రార్థన మందిరం నుంచి అధికమైన మైక్ సౌండ్‌లు రావడాన్ని స్థానికులు అభ్యంతరం తెలిపారు. సమీపంలో స్కూల్, కాలనీ ప్రజలు ఉన్నందున తక్కువ సౌండ్‌తో ప్రార్థనలు చేసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో ప్రార్థన నిర్వాహకులకు, స్థానికులకు వాగ్వాదం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న భజరంగ్‌దళ్ సభ్యులు అక్కడికి చేరుకుని ఆందోళనకు దిగారు. సమాచరం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ వెంకటసురేష్ అక్కడికి వెళ్లి ఇరువురితో చర్చలు జరిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా తక్కువ సౌండ్ పెట్టుకోవాలని సూచించారు. భవనాలపై ఏర్పాటు చేసిన మైక్‌లను తొలగించారు.

ఫ్లెక్సీల ధ్వంసంపై ఫిర్యాదు



వాడపల్లి పీఏసీఎస్ వద్ద చించివేసిన ఫ్లెక్సీలు

ముదినేపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాడపల్లిలో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవన ప్రారంభోత్సవం సందర్భంగా సంఘ పాలక వర్గం ఏర్పాటు చేసిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎమ్మెల్యే కామినేని తదితరులతో కూడిన 12 ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించి వేశారు. కొన్ని ఫ్లెక్సీలను చించి వేయగా, మరి కొన్ని ఫ్లెక్సీల్లో నాయకులు ఫొటోలపై సిగరెట్లతో కాల్చారు. గత నెల 28న భవనం ప్రారంభోత్సవం సందర్భంగా కొత్తపల్లి నుంచి వాడవల్లి వరకు ఏర్పాటు చేసిన ఈ ఫ్లెక్సీలను మూడు రోజుల క్రితం దుండగులు ధ్వంసం చేశారని, ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని వాడవల్లి పీఏసీఎస్ చైర్మన్ ముమ్మడిశెట్టి గోవర్ధనరావు, సీఈవో కఠారి నాగముసీంద్రరావు శుక్రవారం ముదినేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

ఉండ్రాజవరంలో అయ్యప్ప మాల దీక్షధారులకు భిక్ష

దెందులూరు,అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): అయ్యప్పమాల దీక్షదారులకు దాత, టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి బాయి రాంప్రసాద్ ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో మాలధారులు భిక్ష స్వీకరించారు. ఉండ్రాజవరంలో ప్రతి ఏటా అయ్యప్ప స్వాములకు రోజుకు ఒకరు చొప్పున దాతలు ముందుకు వచ్చి అన్నదానం, స్వాములకు భిక్ష నిర్వహిస్తారు. బాయి రాంప్రసాద్ ప్రమీల దంపతులు స్వాములుకు పలు రకాల పిండివంటలు, అల్పాహారం అందించి మాలదీక్షదారుల ఆశీర్వాదం తీసుకున్నారు. గురుస్వాములు పరిటాల కొండ, పలువురు స్వాములు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి



ఏలూరు క్రైం, అక్టోబరు10(ఆంధ్రజ్యోతి) : పోలీసుల అమరవీరుల దినోత్సవం ఈనెల21న పురస్కరించుకుని తలసేమియా చిన్నారులకు రక్తదానం చేయాలని జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ ఎంబీఎస్‌వీ ప్రసాద్ కోరారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కేపీఎస్ కిశోర్‌ను కలిసి ఆయన కోరారు. ఎస్పీ సానుకూలంగా స్పందించి బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం : చంటి



ప్రజల వద్ద సమస్యలు వింటున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరుటూటౌన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చంటి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించి మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాలలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇచ్చిన హామీల మేరకు ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతీరోజు ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామన్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వం : చింతమనేని



సీఎం సహాయనిధి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

పెదవేగి/పెదపాడు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): బాధి తులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా నిలు స్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగికి చెందిన ఏనుగు వెంకటేశ్వరరావు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందగా సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.1,23,305 చెక్కును బాధితుని ఇంటికి వెళ్లి మృతుడి భార్య శ్యామలకు శుక్రవారం అందించారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యసేవలో వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎం సహాయనిధి ఆదుకుంటోందని చెప్పారు. త్వరలో కొత్తగా పించన్ల మంజూరుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పెదవేగి సొసైటీ అధ్యక్షుడు తాతా సత్యనారాయణ, తాళ్లగోకవరం, లక్ష్మీపురం గ్రామాల సర్పంచ్‌లు నెక్కలపూడి సురేష్‌బాబు, మేకా కనకరాజు, పార్టీ నాయకులు మంచినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

క్రాపాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ..

టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత సీఎం డాక్టర్ ఎన్టీఆర్ మహనీయుడని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం క్రాపా గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, వినుకొండ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుతో కలిసి చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు.

డీసీఎంఎస్‌లో బాణసంచా అమ్మకాలు ప్రారంభం..

ప్రతి ఒక్కరూ నాణ్యమైన బాణసంచాతో దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ప్రతిఏటా వినియోగదారులకు అందుబాటు ధరల్లో బాణసంచా అమ్మకాలను డీసీఎంఎస్ నిర్వహిస్తుండడం సంతోషకరమని దెందులూరు ఎమ్మెల్యే ప్రభాకర్ తెలిపారు. వట్లూరు డీసీఎంఎస్‌లో బాణసంచా అమ్మకాలను డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణతో కలిసి ఆయన ప్రారంభించారు.

గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే మద్దిపాటి కృషి అభినందనీయం



ద్వారకాతిరుమల మండలంలో పూర్తవుతున్న డ్రెయినేజీ నిర్మాణం

ద్వారకాతిరుమల, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి గోపాల పురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు చేస్తున్న కృషి అభినందనీయమని టీడీపీ మండల అధ్యక్షుడు లంకా సత్యనారాయణ అన్నారు. మండలంలోని జాజులకుం టలో కుంటుబడిన డ్రెయినేజీ వ్యవస్థను జడ్పీ నిధులు రూ.38లక్షలు ఎమ్మెల్యే మంజూరు చేయించి, పనులు పూర్తి చేయించారన్నారు. మారుమూల గ్రామ మైన జాజులకుంటకు 200కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరుచేసి పనులు పూర్తిచేయించారన్నారు. సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10లక్షలు, మంచినీటి ట్యాంకుకు రూ.లక్ష, ఇంకా పలు అభివృద్ధి పనులకు మరో రూ.25లక్షలు మంజూరు కాగా పనులు త్వరితగతిన పూర్తి చేస్తారని వివరించారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం

ఏలూరుకార్పొరేషన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : మునిసిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరుమామిళ్ళ సుబ్బారాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర ఆఫీస్ బ్యారర్స్, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శుల సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రంగనాయకులు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ పురపాలక మంత్రి నారాయణకు కార్మికుల సమస్యలపై, పరిపాలనపై అవగాహన లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ కార్మికుల కొరత తీవ్రంగా ఉందని, ప్రతీ ఏటా మరణించిన, రిటైర్డ్ కార్మికుల స్థానంలో ఆయా కార్మిక కుటుంబ సభ్యులకు తిరిగి పనులు కల్పించే ఆనవాయితీ పూర్వం నుంచి గత ప్రభుత్వం వరకు పోరాడి సాధించుకున్నామన్నారు. ఇప్పటికైనా మునిసిపల్ కార్మికుల సమస్యలను శాంతియుతంగా పరిష్కరించాలని కోరారు. యూనియన్ నాయకులు మల్లేశ్వరరావు, కోట మాలాద్రి, భజంత్రి శ్రీనివాస్, కల్లూరి జాన్, పి.మద్దిలేటి దొరసాని, తాడికొండ వాసు, రాజేష్‌గౌడ్, మదన్‌మోహన్, నాజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈ - ఆఫీస్‌తో పారదర్శకత

(5వ పేజీ తరువాయి)

పనులన్నీ ఈ - ఆఫీస్ ద్వారా అమలవుతున్నాయి. దీంతో ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరంలేకుండా పోయింది.

ఈ ఆఫీస్ అంటే..

నగరపాలక సంస్థలో పౌరులు ఆన్‌లైన్‌లో సేవలు పొందవచ్చు. కార్యకాలపాలన్నీ డిజిటల్‌గా (కంప్యూటర్) జరుగుతాయి. ఈ- ఆఫీస్ సీడీఎంఏ వెబ్‌సైట్‌లో లభిస్తుంది. పౌరులు తమ ఇంటి నుంచే వారి పని కోసం తమ ఇళ్లలో నుంచే దరఖాస్తు చేసుకోవచ్చు. పని పూర్తయ్యేవరకు ఫైల్ ఎక్కడ ఉందో మానిటరింగ్ చేసుకోవచ్చు. ఎక్కడ ఆగిపోయిందో తెలుసుకుని అక్కడ మరలా డిజిటల్ రూపంలో ఫిర్యాదు చేయవచ్చు. జనన మరణ ధ్రువపత్రాలు, పౌరసేవలు, భవన నిర్మాణ అనుమతులు, ఆస్తి పన్ను, తదితర పనులు ఆన్‌లైన్‌లో పొందవచ్చు. చెల్లింపులు చేయాలన్న ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చు.

ప్రజలకు సత్వర సేవలు అందించవచ్చు

ఈ-ఆఫీస్ ద్వారా ప్రజలు సతర్వమే సేవలు పొందవచ్చు. కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. ఇంటిలో నుంచే తమ పనులు పూర్తి చేసుకోవచ్చు. ఈ విధానంలో పారదర్శకత ఉంటుంది. ఎటువంటి అవినీతికి తావుండదు. నగరపాలక సంస్థ ప్రతీ పని ఈ-ఆఫీస్ ద్వారానే చేస్తున్నాం.

- ఎ.భానుప్రతాప్, కమిషనర్, నగరపాలక సంస్థ

నూరుశాతం లక్ష్యాన్ని అధిగమించాం : డీటీసీ

(5వ పేజీ తరువాయి)

వేల 600, డ్రైవింగ్ లైసెన్సు లేనివారిపై 1,349 కేసులు నమోదు చేసి రూ.33 లక్షల 10 వేల 200, హెల్మెట్ ధరించని వారిపై 1,319 కేసులు నమోదు చేసి రూ.10 లక్షల 90 వేలు, వాహనానికి ఇన్సూరెన్సు లేని వాటిపై 1,357 కేసులు నమోదు చేసి రూ.27 లక్షల 48 వేలు అపరాధ రుసుము విధించినట్టు తెలిపారు. జిల్లాలోని మోటారు వాహన తనిఖీ అధికారులందరూ సమష్టిగా తనిఖీలు నిర్వహించడం వల్ల ఈ లక్ష్యాన్ని సాధించగలిగామని డీటీసీ తెలిపారు.

పట్టపగలే ఎల్‌ఈడీ కాంతులు

» కొన్నిచోట్ల రాత్రి సమయాల్లో వెలగని వీధి లైట్లు



లింగపాలెంలో పగటి సమయంలో వెలుగుతున్న వీధిలైటు

లింగపాలెం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌ను ఆదా చేయాల గ్రామాల్లో స్తంభాలకు ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. కాని అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో కొన్ని గ్రామాల్లో రాత్రిపూట చీకట్లలో వెలుగులు నింపాల్సిన వీధి దీపాల నిర్వహణను పాలకులు గాలికొదిలేయడంతో రేయింబవళ్లు వెలుగుతూనే ఉన్నాయి. మరికొన్ని గ్రామాల్లో వీధి లైట్లు రాత్రి సమయంలో వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆలైట్లు పగటి సమయంలో ఆపేందుకు స్విచ్‌లులేక రేయింబవళ్లు వెలుగుతూనే ఉన్నాయి. విద్యుత్ వృథా అవ్వడమేకాక విద్యుత్‌బిల్లులు అధికంగా రావడంతో ఆ బిల్లులు చెల్లించేందుకు గ్రామపంచాయితీలకు భారమవుతుంది. వీధి దీపాలు పగలు వెలగకుండా ఆపాలంటే ప్రత్యేకంగా మూడో వైరు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. రెండువైర్లు ఉన్నచోట్ల వీదిలైట్లు నిరంతరం వెలుగుతూనే ఉండగా వైర్లు పాడయిన చోట్ల దీపాలు వెలగడం లేదు. మూడో వైరు ఏర్పాటు చేయాలంటే అందుకు నగదు చెల్లిస్తేనే ఏర్పాటుచేస్తామని విద్యుత్ అధికారులు చెబుతుండగా చెల్లించేందుకు గ్రామ పంచాయితీలలో నగదులేదని కొన్ని గ్రామ పంచాయతీల పాలకులు చెబుతున్నారు. లింగపాలెం మండలం విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా మూడోవైరు లేకపోతే ఆయా గ్రామాల పాలకులు, విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువస్తే నివేదిక తీసుకుని అవసరాన్ని బట్టి ఆయాలైన్లకు మరమ్మతులు చేయడం లేదా కొత్తలైన్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆమోదిస్తే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

ఇఫ్టూ తరగతులు విజయవంతం చేయాలి

ఏలూరు రూరల్, అక్టోబరు 10, (ఆంధ్రజ్యోతి) : ఇఫ్టూ రాష్ట్ర స్థాయి తరగతులు నవంబరు 1, 2, 3, 4 తేదీలలో జయప్రదం చేయాలని ఇఫ్టూ నాయకులు కోరారు. ఏలూరు మార్కెట్ యార్డ్‌లో మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. యూనియన్ వర్కింగ్ అధ్యక్షుడు రెడ్డి అప్పలనాయుడు, ఇఫ్టూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మోదీ సర్కార్ కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టిందని విమర్శించారు. కార్మిక వర్గాన్ని చైతన్యవంతం చేయాలనే ఉద్దేశంతో ఇఫ్టూ రాష్ట్రవ్యాప్తంగా తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, నాయకులు బి.సోమయ్య, వెంకటరమణ, గంజ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పదోన్నతి పత్రాలను అందించిన పీవో కె.రాములు నాయక్

ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి

బుట్టాయగూడెం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లా కేఆర్ పురం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఎస్జీటీలుగా పనిచేస్తున్న ఐదుగురు ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి ఇచ్చారు. పదోన్నతి పొందిన మొడియం జయలక్ష్మి, మల్లం వెంకటలక్ష్మి, బక్క నాగమణి, మడకం సత్యన్నారాయణ, రావుల వెంకటేశ్వరావుకు అభ్యంతరాలు పరిశీలన తర్వాత స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తూ శుక్రవారం పీవో కె.రాములు నాయక్ నియామకపు పత్రాలను అందజేశారు. ఏఎంవో కె.శిరమయ్య ఉద్యోగులు పాల్గొన్నారు.



విజేతలతో వ్యాయామ ఉపాధ్యాయులు

డివిజన్ స్థాయి పోటీలకు 311 మంది ఎంపిక

చింతలపూడి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9, 10వ తేదీల్లో జరిగిన మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారంతో ముగిశాయి. మండలంలోని 16 పాఠశాలలకు చెందిన 650 మంది విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, బ్యాడ్మింటన్, చదరంగం, యోగా, అథ్లెటిక్స్ అంశాల్లో పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో 311 మంది డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, వీరు ఏలూరు డివిజన్‌లో జరిగే పోటీలలో పాల్గొంటారని నూజివీడు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి పి.ఎస్.సుధాకర్ తెలిపారు. ఈ పోటీలను ఎంఈవో కిరణ్‌బాబు పర్యవేక్షించారు. నియోజకవర్గ ఎస్జీఎఫ్ కో-ఆర్డినేటర్ పిట్టా వేణు, మండల కో-ఆర్డినేటర్ శ్రీమాన్, వ్యాయామ ఉపాధ్యాయులు యూసఫ్, ప్రసాద్, రాణి, శ్రీతల్లి, వెంకటలక్ష్మి, రాజు, జయలక్ష్మి ఈ పోటీలకు సహకరించారు.

పారిశుధ్య పనులను ప్రైవేటీకరణ చేయొద్దు

ఏలూరుటూటౌన్, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య పనుల నిర్వహణను ప్రైవేటీకరించే చర్యలు నిలిపివేయాలని ఏపీ మున్సిపల్ ఫెడరేషన్, ఇఫ్టూ, సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఇఫ్టూ, సీఐటీయూ నాయకులు వేర్వేరుగా కమిషనర్ భానుప్రతాప్‌కు వినతిపత్రం సమర్పించారు. పారిశుధ్య పనులు ప్రైవేటీకరిస్తే ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికుల హక్కులకు తీవ్ర భంగం కలుగుతుందన్నారు. ముందుగా 11, 37వ డివిజన్లలో పారిశుధ్య పనులను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇచ్చేందుకు తీసుకుంటున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. అనంతరం మేయర్ షేక్‌నూర్జహాన్, ఎమ్మెల్యే బడేటి చంటిలకు వినతిపత్రం సమర్పించారు.

'ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలి'

బుట్టాయగూడెం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రజలకు క్లోరినేషన్ చేసిన మంచినీటినే అందించాలని ప్రభుత్వ సహకారంతో పనిచేస్తున్న ఎవిడెన్స్ యాక్షన్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ రజనీకాంత్ తెలిపారు. శుక్రవారం రెడ్డిగణపవరం సచివాలయంలో మంచినీటిపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నీటి పొల్యూషన్ వల్ల వాంతులు విరోచనాలు తదితర వ్యాధుల బారినపడి ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందన్నారు. సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తూ శుద్ధి చేసిన మంచినీటినే తాగాలని ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యదర్శి చైతన్య తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు శుద్ధిచేసిన మంచినీటినే అందిస్తుందని తెలిపారు. జ్యోతి, జయవాణి, కన్నమ్మ, నిర్మల, మాజీ ఎంపీటీసీ ఎ.ప్రాన్సిస్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాక్టర్ ట్రక్కు చోరీపై కేసు నమోదు

టి.నరసాపురం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ట్రాక్టర్ ట్రక్కు చోరీపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ ఎం.జయబాబు తెలిపారు. రాజుపోతేపల్లి గ్రామానికి చెందిన బొల్లిన నాగభూషణం ఈనెల 9న గ్రామశివారులో గల తన పామాయిల్ తోట వద్ద సాయంత్రం ట్రక్కుపెట్టి ఇంటికి వెళ్లి ఉదయం పొలం వెళ్లి చూడగా ట్రక్కును గుర్తుతెలియని దొంగలు అపహరించినట్లు గుర్తించి చుట్టుపక్కల వెతికినప్పటికి ఆచూకీ లభించలేదు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.



జీఎస్టీపై మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు, పాల్గొన్న సచివాలయ ఉద్యోగులు

జీఎస్టీ తగ్గింపు నిర్ణయం చరిత్రాత్మకం : డీఆర్‌డీఏ పీడీ

ఏలూరురూరల్/ఏలూరు అర్బన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాల్లో జీఎస్టీ తగ్గింపు నిర్ణ యం చరిత్రాత్మకమని డీఆర్‌డీఏ పీడీ విజయ రాజు అన్నారు. జీఎస్టీ తగ్గింపుపై శుక్రవారం ఏలూరు మండల పరిషత్ కార్యాలయంలో దెందులూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల సచివాలయ ఉద్యోగులకు అవగాహ న సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ 15 రకాలుగా ఉన్న పన్ను చట్టాలను రద్దు చేసి ఒకే పన్ను విధానాన్ని కేంద్ర ప్రభు త్వం అమలులోకి తెచ్చిందన్నారు. నాలుగు రకాల స్లాబులలో ఉన్న పన్ను శాతాన్ని గణనీ యంగా తగ్గించడంతో కొంత కాలంగా ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. ఈ సందర్భంగా తగ్గిన ఎలక్ట్రానిక్ వస్తువులుగా భావించే టీవీలు, ఎయిర్ కండీషనర్లు, సోలార్ హీటర్లు, ప్రొజెక్ట ర్లు, మానిటర్లు, ప్రదర్శన ఏర్పాటు చేశారు. జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ అరుణ్‌కు మారి, డీఆర్‌డీఏ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల విద్యార్థులతో జీఎస్టీ ర్యాలీ

సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ర్యాలీ శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో నిర్వహించారు. ప్రిన్సిపాల్ గిరిబాబు మాట్లాడుతూ వస్తుసేవలపై పన్నులను భారీగా తగ్గించడం వల్ల ప్రజల కొనుగోలుశక్తి పెరిగిందని, తద్వారా ఆర్థిక కార్యకలాపాలు అభివృద్ధి చెందుతాయన్నారు. జీఎస్టీ స్లాబులపై ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్లకార్డులతో నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు. సెట్‌వెల్ సీఈవో ప్రభాకరరావు, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

'మానసిక ఆరోగ్యానికి, ప్రశాంతతకు ప్రాధాన్యమివ్వాలి'



మాట్లాడుతున్న సమగ్రశిక్ష జిల్లా ఏపీసీ పంకజ్‌కుమార్

ఏలూరు అర్బన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఆధునిక సమాజంలో మానసిక ఆరోగ్యానికి, ప్రశాంతతకు ప్రాధాన్యమివ్వాలని సమగ్రశిక్ష జిల్లా ఏపీసీ పంకజ్‌కుమార్ సూచించారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. శారీరక ఆరోగ్యంతోపాటు, మాన సిక ఆరోగ్యం ముఖ్యమేనన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ సీహెచ్. వంశీకృష్ణ మాట్లాడుతూ పరీక్షలు, జీవిత సమస్యల్లో ఏదైనా ఒడిదుడుకులు ఎదురైనపుడు ఆత్మ విశ్వాసాన్ని కలిగి ఉండాలని సూచించారు. మానసిక ఒత్తిడి పెరుగుతున్నపుడు సైకియాట్రిస్టు లేదా కౌన్సెలర్ సహాయం తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. సమగ్రశిక్ష జిల్లా కార్యాలయ సెక్టోరల్, అసిస్టెంట్ సెక్టోరల్ ఆఫీసర్లు, స్కూల్ హెచ్ఎం, మెంటల్‌హెల్త్ కౌన్సెలర్లు పాల్గొన్నారు.

● ద్వారకాతిరుమల : దృఢమైన మానసిక ఆరోగ్యంతోనే నాణ్యమైన విద్య సాధ్యమని జిల్లా మానసిక కౌన్సిలర్ ఎం.సుధీర్‌కుమార్ సూచించారు. పంగిడిగూడెం జడ్పీహెచ్ పాఠశాలలో వరల్డ్ మెంటల్ హెల్త్ వీక్‌లో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. హెచ్ఎం కౌసల్య ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● లింగపాలెం : శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా దృఢంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కలరాయనగూడెం ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్యదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు ప్రసాద్, వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, వెంకటలక్ష్మి, చంటిబాబు, పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

● కామవరపుకోట : రావికంపాడు జిల్లా పరిషత్ హైస్కూలు వద్ద వరల్డ్ హెల్త్ వీక్‌లో భాగంగా హెచ్ఎం యు.భీమరాజు ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష అభియాన్ నుంచి జిల్లా మానసిక కౌన్సిలర్ ఎం.సుధీర్‌కుమార్ మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్ఎం భీమరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, సదస్సును ఏర్పాటు చేసిన ఎస్ఎస్ఏ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బోధనేతర పనులు బహిష్కరిస్తున్నాం : ఫ్యాప్టో సంఘ నేతలు



ఎంఈవోకు వినతిపత్రాన్ని అందిస్తున్న ఉపాధ్యాయ సంఘ నేతలు

పెదవేగి, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): మితిమీరిన బోధనేతర కార్యక్రమాలతో బోధనా సమయం హరించుకుపోతుందని, ఇకపై బోధనేతర పనులను చేయబోమని పేర్కొంటూ ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) నేతలు పెదవేగి ఎంఈవో -2 వి.అరుణ్‌కుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నేతలు మాట్లాడుతూ బోధనా పరమైన అంశాల విషయంలో ఉపాధ్యాయులు వెనుకాడరన్నారు. కానీ బోధనేతర పనులతో ఉపాధ్యాయులను ఎక్కువగా ఇబ్బందులు పెడుతున్నారని, దీంతో విద్యార్థులకు బోధించే సమయం తగ్గిపోతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఫ్యాప్టో తీసుకున్న నిర్ణయం మేరకు శుక్రవారం నుంచి బోధనేతర, విద్యాశక్తి కార్యక్రమాలను బహిష్కరిస్తున్నామని ఎంఈవోకు వినతిపత్రం అందించారు. ఫ్యాప్టో నేతలు పరసా నాగార్జున, పి.తేరాప్రభాకర్, పి.రమేష్, జి.కృష్ణ, ఎన్.ప్రవీణ్ కుమార్, కె.శ్రీనివాసరావు, విద్యాసాగర్, వి.అమృత్, ధనకాంత పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో శనివారపు పేట జడ్పీ విద్యార్థుల ప్రతిభ



ప్రశంసా పత్రం అందజేస్తున్న హెచ్ఎం ప్రకాశ్

ఏలూరురూరల్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): శనివారపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనంలో ప్రతిభ చూపారు. క్రియేటివ్ ఆర్ట్ అకాడమీ ఫైన్‌ఆర్ట్స్ సంస్థ పదో వార్షికోత్సవ సందర్భంగా చిత్ర లేఖనం పోటీలు, ఆర్ట్, క్రాఫ్ట్, గ్రేట్ క్రియేటివ్ టీచర్ అవార్డు పోటీలు నిర్వహించింది. పోటీల్లో శనివారపుపేట జడ్పీ విద్యార్థులు జి.ప్రదీప్‌కుమార్, గుజ్జు దీపాన్విత సాయి, కె.నందిని ప్రతిభ చూపి పతకాలు సాధించారు. నందిని గ్రేట్ క్రియేటివ్ అవార్డు, గ్రేట్ క్రియేటివ్ టీచర్ అవార్డును డ్రాయింగ్ టీచర్ ఎన్.రజనీకాంత్ గెలుచుకున్నారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులను, డ్రాయింగ్ టీచర్‌ను పాఠశాల హెచ్ఎం రవిప్రకాశ్ ఉపాధ్యాయులు అభినందించారు.

కనక దుర్గమ్మ సన్నిధిలో అన్నదానం

ఏలూరుకార్పొరేషన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక పాండురంగ సెంటర్‌లో గల కనకదుర్గమ్మ ఆలయం వద్ద దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిసిన నేపథ్యంలో భక్తులకు మహాఅన్నసమారాధన నిర్వహించారు. శుక్రవారం అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నప్రసాదం అందించడం ఎంతో పవిత్రమైన కార్యక్రమమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా మాజీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



సీఎంను కలిసిన జడ్పీ మాజీ చైర్మన్ జయరాజు

నామినేటెడ్ పదవికి పరిశీలించండి

» సీఎంను కలిసిన జడ్పీ మాజీ చైర్మన్ జయరాజు

ఏలూరు,అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ కొక్కిరగడ్డ జయరాజు మంగళగిరిలోని సీఎం కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ నిర్ణయాలను, ఆదేశాలను పాటిస్తూనే పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని తెలిపారు. తనకు ఈ సారైనా కేటాయించే నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. తప్పకుండా పరిశీలిస్తానని సీఎం హామీ ఇచ్చారని జయరాజు తెలిపారు.

'జామాయిల్ అక్రమ నరికివేతపై చర్యలు తీసుకోవాలి'

జీలుగుమిల్లి, అక్టోబరు 10:(ఆంధ్రజ్యోతి) : జీలుగుమిల్లి పరిధిలో ఏపీఎఫ్‌డీసీ జామాయిల్ ప్లాంటేషన్ అక్రమ నరికివేతపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొప్పుల నాగరాజు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అడవిలో జామాయిల్ చెట్లు నరికేయడంతో మొదళ్ల దర్శనం ఇస్తున్నాయని 2009, 2013 బీట్‌లలో జామాయిల్ అక్రమంగా నరికి రవాణా చేస్తున్నారన్నారు. పొగాకు సీజన్‌లో బ్యారన్‌ల నిర్మాణం కోసం బాదులు(వాసాలు)కు డిమాండ్ ఉండడంతో ఇదే అదునుగా కొంతమంది అక్రమంగా జామాయిల్ బాదులు నరికివేతకు పాల్పడుతున్నారన్నారు. అక్రమ నరికివేత తరలింపుపై సంబంధిత శాఖ ఉన్నత అధికారులు విచారణ జరపాలని ఎంపీటీసీ నాలి శ్రీను, సీపీఎం వర్గాలు డిమాండ్ చేశాయి. ఈ విషయమై జంగారెడ్డిగూడెం రేంజ్ పీఎం వసంతకుమారి చెట్ల అక్రమ నరికివేతపై విచారణ చేసి చర్యలు తీసుకుం టామన్నారు.

ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించండి

నిడమర్రు అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : తీవ్ర సంక్షోభంలో ఉన్న ఆక్వా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆక్వా రైతులు విన్నవించారు. శుక్రవారం మంగళగిరిలో రాష్ట్ర ఆక్వా బోర్డు వైస్ చైర్మన్ ఆనం రామనారాయణరెడ్డి చాంబర్‌లో నిడమర్రు మండల తెలుగుదేశం నాయకులు, ఆక్వారైతులు కలిసి ఆయనకు వినతిపత్రం అందజేశారు. నాణ్యమైన సీడ్, ఫీడ్, గిట్టుబాటు ధర లభించేలా ఆక్వా బోర్డు చర్యలు చేపట్టనుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఆక్వా బోర్డు డైరెక్టర్ మహమ్మద్ నూరుద్దీన్ (మాజీద్), మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాలస్వామి, మహమ్మద్ గఫార్‌ఖాన్, మహమ్మద్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యలు పరిష్కారం

లింగపాలెం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): రీసర్వేలో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని లింగపాలెం మండల తహసీల్దార్ నజీముల్లాషా అన్నారు. ములగలంపాడులో జరుగుతున్న రీసర్వే పనులను ఆయన పరిశీలించారు. భూసర్వేలో ఎలాంటి వివాదాలు లేకుండా రైతుల సమక్షంలోనే కొలతలు జరిపి భూముల సరి హద్దులను నిర్ణయించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. రీసర్వే డీటీ నాగబాబు, ఎంఆర్ఐ సుధీర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

పోలవరం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలవరం ఎస్‌ఐ పవన్‌కుమార్ సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవర ణలో ఆయన ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కూటమి నేతలు గోనపర్తి చిన్ని, నూనకాని రాంబాబు, జల్లేపల్లి రాజా, కాకి అయ్యప్ప పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో వీరమ్మకుంట విద్యార్థుల ప్రతిభ

పెదపాడు, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : వీరమ్మకుంట హైస్కూల్ విద్యార్థులు ఇటీవల జరిగిన మండలస్థాయి క్రీడా పోటీల్లో రాణించి, 12మంది విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం రామప్రసాద్ తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, 100 మీటర్ల షాట్‌పుట్, ఖోఖో, 800 మీ, 100 మీ లాంగ్ జంప్ విభాగాల్లో రాణించిన విద్యార్థులను పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మరడాని రవి, కె.అప్పారావు, పీడీ మోహన్ తదితరులు అభినందించారు.

12న కృత్రిమ కాళ్ల స్క్రీనింగ్ శిబిరం

జంగారెడ్డిగూడెం, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి):హేలాపురి లయన్స్ క్లబ్, జంగారెడ్డిగూడెం ఏజెన్సీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 12న ఉదయం పది గంటల నుంచి స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో కృత్రిమ కాళ్ల స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్టు జంగారెడ్డిగూడెం ఏజెన్సీ లయన్స్ క్లబ్ ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. కృత్రిమ కాళ్ల కోసం మొదట దివ్యాంగులు వద్దనుంచి కొలతలు తీసుకుని ఆ తరువాత కార్యక్రమంలో కృత్రిమ కాళ్లు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు దాసరి శేషు, మద్దిపాటి నాగేశ్వరరావు, కాకర్ల వీరభద్రరావు, కొండపల్లి పండు ఉన్నారు.

నూతన ఉపాధ్యాయులకు ముగిసిన శిక్షణ

ఆగిరిపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): తోటపల్లి హీల్ స్కూల్లో మెగా డీఎస్సీ-2025లో నూతనంగా నియామితులైన ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు శుక్రవారం ముగిసినట్టు రాష్ట్ర విద్యా శిక్షణ పరిశోధక మండలి ప్రొఫెసర్ డాక్టర్ రావి అరుణ తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి దాదాపుగా 250 మంది ఉపాధ్యాయులు ఎనిమిది రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించినట్టు తెలిపారు. ఎంఈవోలు ఆనంద్ కుమార్, బీఈఎస్ సుబ్బారావు, రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిఘా ఉంచండి: సీఐ

నూజివీడు టౌన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై పూర్తి నిఘాతో ఉండాలని నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ అన్నారు. నూజివీడు సీఐ కార్యాలయంలో మహిళా సంరక్షణ కార్యదర్శులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మద్యం అక్రమ అమ్మకాలు, బాల్య వివాహాలపై పూర్తి నిఘాతో ఉండాలన్నారు. దీపావళి సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. నూజివీడు సర్కిల్ పరిధిలోని సబ్ ఇన్‌స్పెక్టర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

మానసిక స్థిరత్వంతోనే ప్రశాంత జీవనం


మాట్లాడుతున్న కైకలూరు సీనియర్ సివిల్ జడ్జి

ముదినేపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మానసిక స్థిరత్వంతోనే ప్రజలు ప్రశాంత జీవనాన్ని పొందుతారని కైకలూరు సబ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి బీవీఎస్ఎస్ లక్ష్మి అన్నారు. ముదినేపల్లిలోని పీహెచ్‌సీలో శుక్రవారం మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో జడ్జి లక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని వర్గాల ప్రజల్లో మానసిక ప్రశాంతతను కాపాడేందుకు వారి మానసిక స్థితిగతులను వైద్యశాఖ అధికారులు, సిబ్బంది పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతతను కాపాడుకోవచ్చునన్నారు. మనసుకు రుగ్మత వస్తే శరీరం దెబ్బతింటుందని, ఒత్తిడులకు పక్షవాత వచ్చే అవకాశాలున్నాయని, అందుకే మానసిక ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా కాపాడుకోవాలని జడ్జి లక్ష్మి తెలిపారు. పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాంతి శ్రీ, ఎస్ఐ వీరభద్రరావు, ప్యానల్ లాయర్లు పివపకెంత్, డిశివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక వైకల్యాన్ని అధిగమించవచ్చు..


సదస్సులో మాట్లాడుతున్న జడ్జి

నూజివీడు టౌన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మానసిక సమస్యలపై వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి అనూష అన్నారు. నూజివీడు ఏరియా ఆసుపత్రిలో వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక సమస్యలు ఎలా ఏర్పడతాయో అదే విధంగా మానసిక సమస్యలు ఏర్పడతాయన్నారు. వీటిని కుటుంబసభ్యులు గుర్తించి మానసిక రుగ్మతలతో బాధపడే వారిని మానసిక వైద్యుల వద్దకు తీసుకువెళ్లాలన్నారు. తద్వారా వారు సాధారణ మనుషులుగా కోలుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నూజివీడు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ పద్మాజారాణి, మానసిక వైద్య నిపుణులు కోమలి, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం


మాట్లాడుతున్న విక్టర్ ఇమ్మానుయేల్

నూజివీడు, అక్టోబర్ 10 (ఆంధ్రజ్యోతి): నాణ్యమైన విద్యుత్‌ను అందించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ మధ్యప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పనిచేస్తోందని ఎటువంటి ఇబ్బందులున్నా అదాలత్ ద్వారా వినియోగదారులు సమస్యలను పరిష్కరించుకోవచ్చని సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్ విక్టర్ ఇమ్మానుయేల్ అన్నారు. నూజివీడులో విద్యుత్ వినియోగదారుల అదాలత్, అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్‌ను అందించే లక్ష్యంతో ట్రాన్స్‌కో పని చేయాలన్నారు. బిల్లింగ్ తదితర ఫిర్యాదులను అదాలత్‌లో పరిష్కరించారు. సీజీఆర్ఎఫ్ సభ్యులు కృష్ణనాయక్, సీహెచ్ శ్రీనివాసరావు, ఈఈ హనుమయ్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

అదనపు కుళాయి కనెక్షన్లపై విచారణ


విచారణ చేస్తున్న ఎంపీడీవో ఫణీంద్ర

కలిదిండి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కలిదిండి పంచాయతీ లో పరిమితికి మించి అదనపు కుళాయి కనెక్షన్లు పొందిన ఒక వ్యక్తి లోకాయుక్తలో ఫిర్యాదు చేయగా, ఆర్డర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో ఆర్.ఫణీంద్ర శుక్రవారం కలిదిండి పంచాయతీలోని సంబంధిత రికార్డులను పరిశీలించారు. సర్పంచ్ మారుతీ ప్రసన్న, కార్యదర్శి ఆర్.ఉదయకుమార్‌ను విచారణ చేశారు. ఇంకా పలు రికార్డులను పరిశీలించాల్సి ఉందని, వారం రోజుల్లో నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని ఎంపీడీవో ఫణీంద్ర తెలిపారు.


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


పురుగు మందుల్లేని ఆహారంతో ఆరోగ్య సమాజం

నూజివీడు టౌన్, అక్టోబర్ 10 (ఆంధ్రజ్యోతి): పురుగు మందులు లేని ఆహారంతోనే ఆరోగ్య సమాజం ఆవిష్కరింపబడుతుందని నూజివీడు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాసరావు అన్నారు. నూజివీడు బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ ఆకలి రోజు 16 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలన్నారు. తద్వారా పురుగుమందులు లేని ఆహారాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్ సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ర్యాలీలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బోధనేతర పనుల బహిష్కరణ


ముదినేపల్లిలో ఎంఈవో-1కు మెమొరాండం ఇస్తున్న ఫ్యాప్టో నాయకులు

ముదినేపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఫ్యాప్టో పిలుపు మేరకు ఉపాధ్యాయులు బోధనేతర పనులను శుక్రవారం నుంచి బహిష్కరించారు. ముదినేపల్లి మండలంలోని అన్ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు బోధనేతర పనులను బహిష్కరించి తాము ఆ పనులను నిర్వహించలేమని పేర్కొంటూ ఎంఈవో-1 డి.రామారావుకు ఫ్యాప్టో నాయకులు ఎం. సాయి లక్ష్మి, కృపాకర్, పుట్టి గణేష్ బాబు, ఐదుర్తి ప్రసాద్ తదితరులు మెమొరాండం అందజేశారు. విద్యాశాఖ కార్యక్రమం, గూగుల్ షీట్లు పూర్తి చేయటం, ఇతర ప్రభుత్వ సర్వే ప్రధాన బాధ్యతల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలని మెమొరాండంలో కోరారు.



బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(కి.లో)
బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	248
చికెన్ స్కిన్‌లెస్	258
నెక్ కోడి గుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ.475	

ఇరుకు వంతెన విస్తరణ జరిగేనా?

» నిత్యం ఇబ్బందులు పడుతున్న 4 గ్రామాల ప్రజలు
» విస్తరించాలని 40 ఏళ్లుగా కోరుతున్నా పట్టించుకోని పాలకులు
» ఏడాది క్రితం అంచనాలు తయారు చెయ్యాలన్న మంత్రి ఆదేశాలేమయ్యాయో?


తమ్మిలేరు లింక్ ఛానల్‌పై ఉన్న ఇరుకు వంతెన


(ఇన్‌సెట్)అతి కష్టం మీద వస్తున్న ట్రాక్టర్

చాట్రాయి, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని మంకొల్లు-చీపురుగూడెం రహదారిలో తమ్మిలేరు ప్రాజెక్టు లింక్ చానల్‌పై ఉన్న ఇరుకు వంతెన విస్తరణ ఎప్పుడా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ ఇరుకు వంతెన వల్ల నాలుగు గ్రామాల ప్రజలు 50 ఏళ్ల నుంచి నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వంతెనను విస్తరించాలని కోరుతున్నా పాలకులు పట్టించుకోవటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది నవంబరులో చీపురుగూడెం పర్యటనకు వచ్చిన నూజివీడు ఎమ్మెల్యే, గృహ నిర్మాణ మంత్రి పార్థసారథి దృష్టికి ప్రజలు ఈ సమస్యను తీసుకువెళ్లటంతో ఆయన వెంటనే స్పందించి తమ్మిలేరు ప్రాజెక్టు అధికారులతో కలసి వంతెన పరిశీలించి విస్తరణకు అంచనాలు తయారు చెయ్యాలని ఆదేశించారు. అయితే అది కార్యరూపం దాల్చలేదు. 55 ఏళ్ల క్రితం తమ్మిలేరు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తమ్మిలేరు ప్రాజెక్టు లింక్ చానల్‌పై ఎడ్ల బళ్లు, ట్రాక్టర్లు మాత్రమే నడిచే వెడల్పుతో ఈ ఇరుకు వంతెన నిర్మించారు. ఈ వంతెనపై నుంచి నిత్యం గొల్లగూడెం, మర్లకుంట, మంగొల్లు, చీపురుగూడెం గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఇరుకు వంతెన కారణంగా గ్రామాల్లోకి లారీలు, బస్సులు వచ్చే అవకాశం లేదు. రైతులు వ్యవసాయ ఉత్పత్తులను ట్రాక్టర్లతో ఇరుకు వంతెన అవతలకు తరలించి లారీలకు ఎగుమతులు చేయవలసి వస్తున్నది. దీంతో రైతులపై ఆర్థిక భారం పడుతోంది. అలాగే ఈ గ్రామాల్లో ఉన్న పౌల్ట్రీ పరిశ్రమల యజమానులు కూడా ఉత్పత్తులు రవాణా చేయటానికి వ్యయ ప్రయాసలకు గురి అవుతున్నారు. 40 ఏళ్ల నుంచి గ్రామానికి వచ్చిన మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉన్నతాధికారులకు ఈ సమస్యను మొరపెట్టుకుంటున్నా ఫలితం శూన్యమని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల ఇబ్బందులు గమనించి ఇరుకు వంతెన విస్తరణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రహదారి నిర్మాణానికి మంత్రి పార్థసారథి చేయూత



నూజివీడు టౌన్, అక్టోబర్ 10 (ఆంధ్రజ్యోతి): నర్సాపేట కాలనీలో సరైన రహదారి లేక ఇబ్బంది పడుతున్నామని మంత్రి పార్థసారథి దృష్టికి నూజివీడు మండలం నర్సాపేట గ్రామస్తులు తీసుకు వెళ్లటంతో మంత్రి రహదారి ఏర్పాటు చేయించారు. ఇటీవల సిద్ధార్థనగర్ గ్రామంలో మంత్రి పర్యటించిన సమయంలో రహదారి సమస్యను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువెళ్లటంతో రహదారి ఏర్పాటు విషయమై ఆయన అధికారులను ప్రశ్నించగా దాదాపు రెండున్నర లక్షల రూపాయలు ఖర్చవుతుందని అధికారులు తెలపటంతో తన సొంత నిధులతో రహదారి ఏర్పాటు చేస్తానని గ్రామస్తులకు మంత్రి హామీ ఇచ్చారు. ఈ క్రమంలో గ్రావెల్ రహదారిని శుక్రవారం పూర్తి చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆత్మ నిర్భర భారత్ మండల కమిటీ ఏర్పాటు

చాట్రాయి, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): ఆత్మ నిర్భర భారత్ చాట్రాయి మండల కన్వీనర్‌గా బీజేపీ సీనియర్ నాయకుడు బుర్రిక్రీద్, కోకన్వీనర్లుగా చాగంటి వాసుదేవరావు, ఓబిళ్లనేని రజితలను జిల్లా బీజేపీ నాయకత్వం నియమించినట్టు మండల బీజేపీ అధ్యక్షుడు ఓబిళ్లనేని రాజా తెలిపారు. వీరు 11వ తేదీ నుంచి డిసెంబరు 25 వరకు గ్రామాల్లో పర్యటించి స్వదేశీ వస్తువుల వాడకం వల్ల దేశ ఆదాయం ఎలా పెంచుకో వటం, ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్ ఎదగటానికి స్వదేశీ వస్తువుల వినియోగం ఎలా ఉపయోగపడుతుందో ప్రజలకు వివరిస్తారని రాజా చెప్పారు.

పాఠశాల తనిఖీ

ముదినేపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం చిగురుకోట ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంఈవో -1 డి రామారావు తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నిర్వహణను పరిశీలించి మెనూ అమలులో నిబంధనలు పాటించాలని సూచించారు. పాఠశాలకు రాని విద్యార్థులకు హాజరు నమోదు చేయవద్దని తెలిపారు. హెచ్ఎం విజయకుమారి పాల్గొన్నారు.

దాడిలో గాయపడిన వ్యక్తి మృతి

కైకలూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): దాడిలో గాయపడిన వ్యక్తి మృతి చెందినట్టు కైకలూరు రూరల్ ఎస్సై వి. రాంబాబు తెలిపారు. ఈ నెల 2వ తేదీన కైకలూరు మండలం నరసాయిపాలెం గ్రామంలో దసరా ఉత్సవాల్లో ఊరేగింపు జరుగుతున్న సమయంలో పాత గొడవలను పురస్కరించుకుని బోయిన జయప్రకాష్(25)పై అదే గ్రామానికి చెందిన మాదపాటి రమేష్ కర్రతో దాడి చేశాడు. ఈ దాడిలో జయప్రకాష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. దీనిపై ఆస్పత్రిలో మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఈ కేసును రూరల్ సీఐ వి రవికుమార్ హత్యకేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, 18 నెలలు, 6 నెలల ఇద్దరు పిల్లలున్నారు.

విద్యుత్ సమస్యలకు చెక్

» గోపవరంలో శరవేగంగా సబ్‌స్టేషన్ నిర్మాణం » ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్


గోపవరంలో సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కామినేని

కైకలూరు, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): నూతన సబ్‌స్టేషన్ నిర్మాణంతో ఆక్వా రైతుల సమస్యలకు పూర్తి పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కైకలూరు మండలం గోపవరంలో నిర్మిస్తున్న 220/33 కేవీ సబ్‌స్టేషన్ పనులను ట్రాన్స్‌కో అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.46 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ అతిపెద్ద సబ్‌స్టేషన్‌తో కైకలూరు నియోజకవర్గంలో ఆక్వా, వాణిజ్య, గృహాలకు లోవోల్టేజ్ సమస్య లేకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసేందుకు దోహదపడుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పోలాల మధ్య, రహదారి కూడా లేనిచోట శంకుస్థాపన చేసి వదిలేశారన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణ పనులు వచ్చే మార్చి నాటికి పూర్తిచేసి విద్యుత్ సరఫరా చేస్తారన్నారు. ఈ సబ్‌స్టేషన్‌కు వచ్చే రహదారి నిర్మాణాన్ని ఈ నెల 30వ తేదీ లోపు పూర్తి చేసి భారీ యంత్రాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియోజక వర్గంలో మరో నాలుగుచోట్ల సబ్‌స్టేషన్లను నిర్మిస్తున్నా మన్నారు. ఏపీ ట్రాన్స్‌కో డైరెక్టర్ బాస్కర్, చీఫ్ ఇంజనీర్ కె. కుమార్, ఎస్ఈలు ఎం. భాగ్యరాజు, ఎం. వెంకట సుబ్బయ్య, ఈఈ కన్‌స్ట్రక్షన్ జయకరరావ్, ఈఈ ఆర్. రాజశేఖర్, ఎంపీపీ అడవి కృష్ణ, మండల టీడీపీ అధ్యక్షుడు పెన్మెత్స త్రినాథరాజు, డీసీ డైరెక్టర్ వాసు రాజు, జిల్లా తెలుగుయువత కార్య నిర్వాహక కార్యదర్శి పుల రామచంద్రరావు, గోపవరం పీఏసీఎస్ అధ్యక్షుడు ఆలూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వంట షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

రేగులకు ఉచితంగా నిత్య భోజనాన్ని అందిస్తున్న సత్యసాయి సేవాసమితి సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కామినేని అన్నారు. శుక్రవారం కైకలూరు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఆసుపత్రి ప్రాంగణంలో సత్యసాయిసేవాసమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న వంట షెడ్డు, డైనింగ్ హాలుకు భూమిపూజ చేశారు. అభివృద్ధి కమిటీ సభ్యులు పి.వెంకటరమణ, టి. ప్రసాద్, ఎం. శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్‌ను అందించటమే లక్ష్యం

కలిదిండి: నాణ్యమైన విద్యుత్‌ను అందించటమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కొండ్రుకొల్లులో రూ.1.40 కోట్లతో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసిన ఆయనపు లైన్ ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్య పరిష్కరించటానికి చినతాడినాడ, కొండంగి గ్రామాల్లో విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు పోకల జోగరాజు, మాజీ ఎంపీపీ పంపల వెంకట రామారావు, డీసీ డైరెక్టర్ ముద్దం బోస్కరావు, నీటి సంఘం అధ్యక్షులు కేశిరెడ్డి బలరామ్, సున్న కృష్ణంరాజు, ఆక్వికల్చర్ క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్లూరి శ్రీనివాస్, సర్పంచ్ జక్కు లీలా కనకదుర్గ, విద్యుత్ ఈఈ శ్రీనివాసరావు, ఏడీఈ బి.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

13న ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటీస్ మేళా

ఏలూరు అర్బన్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): కేంద్ర సాంకేతికవిద్య మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13న ఉదయం 10 గంటలకు ఏలూరు ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటీస్ మేళాను నిర్వహిస్తున్నట్టు ప్రముఖ కంపెనీలు హాజరవుతాయని ప్రిన్సిపాల్ డి.భూషణం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్ పాస్/ఫెయిల్, ఐటీఐ, డిప్లొమా లేదా ఏదైనా వృత్తి విద్యాకోర్సు పూర్తిచేసిన విద్యార్థులు ఈ మేళాలో పాల్గొనవచ్చున్నారు. విద్యార్హతల మార్కుల జాబితా, ఐడీ ప్రూఫ్, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటోతో విద్యార్థులు హాజరుకావాలని సూచించారు. వివరాలకు ఐటీఐ కార్యాలయ ఫోన్ నంబరు 08812-230269లో సంప్రదించాలని కోరారు.

చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు

చాట్రాయి, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): చాట్రాయి గ్రామ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు. దామెర ఉష (సర్పంచ్), ఎంపీఎస్ నాగరాజు (పంచాయతీ కార్యదర్శి), రమాదేవి(వీఆర్వో), కృష్ణయ్య(హెచ్ఎం హెచ్ఎం), మైథిలి(ఎస్‌హెచ్‌జి), శివకుమారి(ఎంఎల్‌టీసీ), రమాదేవి(ఏఎన్ఎం), శ్రీకాంత్(ఏ ఎస్ఐ), కమలకుమారి(జెఎంఎస్), విజయ(అంగన్వాడీ వర్కర్)లతో కమిటీ ఏర్పాటైనట్టు ప్రకటించారు. ఈ కమిటీ ప్రతి 2వ, 4వ శుక్రవారాల్లో సమావేశమై 14 ఏళ్ల లోపు పిల్లలు పనులకు వెళ్లకుండా చూడటం, బడి ఈడు పిల్లలను స్కూల్స్‌లో చేర్పించటం, బాల్య వివాహాల నిర్మూలన, పిల్లల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత్య అవగాహన కల్పించటం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై ఆడ పిల్లలకు వివరించటం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

ఆగిరిపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహణకు పంచాయతీ కార్యదర్శులు చిత్తశుద్ధితో కృషి చేయాలని డిప్యూటీ ఎంపీడీవో బాలసుబ్బారావు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టామన్నారు. గ్రామాలలో మురుగు కాలువలను శుభ్రత, చెత్త తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అనంతరం కాలేజ్, స్కూల్స్, హాస్టల్, అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి పరీక్షలు నిర్వహించామన్నారు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైభవంగా శాంతి కల్యాణం

ముదినేపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారికి శాంతి కల్యాణం వైభవంగా జరిగింది. సుబ్రహ్మణ్యేశ్వరస్వామి జన్మ నక్షత్రమైన కృత్తిక నక్షత్రం సందర్భంగా నిర్వహించిన ఈ కల్యాణంలో పలువురు దంపతులు పాల్గొన్నారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ ఆర్.గంగా శ్రీదేవి ఆధ్వర్యంలో యాజ్ఞిక గురువు శివరామకృష్ణ, ఆలయ అర్చకులు వెలిదే వీరభద్ర శర్మ, కోట శివశంకర శర్మ కల్యాణాన్ని జరిపించారు.

ఉపాధి పనుల్లో అక్రమాలను ఉపేక్షించం

డ్వామా పీడీ సుబ్బారావు హెచ్చరిక



ముదినేపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పనుల నిర్వహణలో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ పి. సుబ్బారావు హెచ్చరించారు. మండలంలో 2024-25 సంవత్సరంలో నిర్వహించిన రూ. 10 కోట్ల విలువైన 996 ఉపాధి పనులపై జరిగిన గ్రామసభల్లో నిర్వహించిన సామాజిక తనిఖీల నివేదికలపై చర్చించేందుకు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద డీఆర్‌డీఏ, డ్వామా, ఉపాధి పథకం విజిలెన్స్ అధికార్లు ప్రజావేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో మస్టర్ల నమోదు, వేతనాల చెల్లింపు, పనుల నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వివరంపూడి పంచాయతీ పరిధిలో గ్రామంలో లేనివారి పేర్లతో మస్టర్లు నమోదు చేసి వేతనాలు డ్రా చేశారని, ఆ గ్రామానికి చెందిన పలువురు పీడీకి ఫిర్యాదు చేయగా, విచారణ జరుగుతున్నట్టు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి పనుల నిర్వహణలో బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాల్లో రోడ్ల మార్జిన్లలో జంగిల్ క్లియరెన్స్, నాన్ నోటిఫైడ్ పంట కాల్వలు, డ్రైన్లలో గుర్రపుడెక్క తొలగింపు పనులను కూడా నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ముదినేపల్లి డిసి ఛైర్మన్ హనుమాన్ పేర్కొంటూ అధికార్లను కోరారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, డీపీవో కె. అనూరాధ, డ్వామా ఏపీడీ విక్టర్ ప్రసాద్, డీఆర్‌డీఏ ఏపీఓ రామోజీ, ఫైనాన్స్ మేనేజర్ రాజశేఖర్, ఎంపీడీఓ పై రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో ఆశోక్, ముదినేపల్లి ఏపీవో హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూరుశాతం లక్ష్యాన్ని అధిగమించాం : డీటీసీ

(5వ పేజీ తరువాయి)

పేలు 600, డ్రైవింగ్ లైసెన్సు లేనివారిపై 1,349 కేసులు నమోదు చేసి రూ.33 లక్షల 10 వేల 200, హెల్మెట్ ధరించని వారిపై 1,319 కేసులు నమోదు చేసి రూ.10 లక్షల 90 వేలు, వాహనానికి ఇన్సూరెన్సు లేని వాటిపై 1,357 కేసులు నమోదు చేసి రూ.27 లక్ష 48 వేలు అపరాధ రుసుము విధించినట్టు తెలిపారు. జిల్లాలోని మోటారు వాహన తనిఖీ అధికారులందరూ సమిష్టిగా తనిఖీలు నిర్వహించడం వల్ల ఈ లక్ష్యాన్ని సాధించగలిగామని డీటీసీ తెలిపారు.

ఈ - ఆఫీస్‌తో పారదర్శకత

(5వ పేజీ తరువాయి)

పనులన్నీ ఈ - ఆఫీస్ ద్వారా అమలవుతున్నాయి. దీంతో ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పోయింది.

ఈ ఆఫీస్ అంటే..

నగరపాలక సంస్థలో పౌరులు ఆన్‌లైన్‌లో సేవలు పొందవచ్చు. కార్యాలయ పాలన డిజిటల్‌గా (కంప్యూటర్) జరుగుతుంది. ఈ- ఆఫీస్ సీడీఎంఏ వెబ్‌సైట్‌లో లభిస్తుంది. పౌరులు తమ ఇంటి నుంచే వారి పని కోసం తమ ఇళ్లలో నుంచే దరఖాస్తు చేసుకోవచ్చు. పని పూర్తయ్యేవరకు ఫైల్ ఎక్కడ ఉందో మానిటరింగ్ చేసుకోవచ్చు. ఎక్కడ ఆగి పోయిందో తెలుసుకుని అక్కడ మరలా డిజిటల్ రూపంలో ఫిర్యాదు చేయవచ్చు. జనన మరణ ధ్రువ పత్రాలు, పౌరసేవలు, భవన నిర్మాణ అనుమతులు, ఆస్తి పన్ను, తదితర పనులు ఆన్‌లైన్‌లో పొందవచ్చు. చెల్లింపులు ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చు.

ప్రజలకు సత్వర సేవలు అందించవచ్చు

ఈ-ఆఫీస్ ద్వారా ప్రజలు సత్వరమే సేవలు పొందవచ్చు. కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. ఇంటిలో నుంచే తమ పనులు పూర్తి చేసుకోవచ్చు. ఈ విధానంలో పారదర్శకత ఉంటుంది. ఎటువంటి అవినీతికి తావుండదు. నగరపాలక సంస్థ నుండి ప్రతి పని ఈ-ఆఫీస్ ద్వారానే చేస్తున్నాం.

-ఎ.భానుప్రతాప్, కమిషనర్, నగరపాలక సంస్థ

క్రిస్టియన్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా కోలేటి

ఆగిరిపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ఆగిరిపల్లి మండల క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా పోతవరప్పాడు గ్రామానికి చెందిన గాడ్స్ ఉండ్ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ కోలేటి పాల్ రమేష్ ఎన్నికయ్యారు. ఈ నియామకాన్ని ఆగిరిపల్లిలో జరిగిన సమావేశంలో అధికారికంగా మంత్రి కొలుసు పార్థసారథి ప్రకటించారు. మంత్రి మాట్లాడుతూ వందలది మంది అనాథ బాలలను విద్యావంతులను చేయడంతో పాటు అనేక మంది వితంతు, వృద్ధులకు సహాయపడడం వంటి సేవ కార్యక్రమాలను గుర్తించి గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏలూరు జిల్లా ఉత్తమ సామాజిక సేవ అవార్డును రమేష్‌కు ఇచ్చి ప్రభుత్వం ఆయనను సత్కరించిందన్నారు. పార్టీ క్రమ శిక్షణతో, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.


వాడపల్లి పీఏసీఎస్ వద్ద చించివేసిన ఫ్లెక్సీలు

ఫ్లెక్సీల ధ్వంసంపై ఫిర్యాదు

ముదినేపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాడపల్లిలో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవన ప్రారంభోత్సవం సందర్భంగా సంఘ పాలక వర్గం ఏర్పాటు చేసిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే కామినేని తదితరులతో కూడిన 12 ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. కొన్ని ఫ్లెక్సీలను చించి వేయగా, మరి కొన్ని ఫ్లెక్సీలకు బ్లేడ్లతో కోసి సిగరెట్లతో కాల్చారు. గత నెల 28న భవనం ప్రారంభోత్సవం సందర్భంగా కొత్తపల్లి నుంచి వాడపల్లి వరకు ఏర్పాటు చేసిన ఈ ఫ్లెక్సీలను మూడు రోజుల క్రితం దుండగులు ధ్వంసం చేశారని, ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని వాడపల్లి పీఏసీఎస్ ఛైర్మన్ మద్దుసెట్టి గోవర్ధనరావు, సీఈవో కలిగి నాగమల్లేశ్వరరావు శుక్రవారం ముదినేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.